J/NELLORE/003/24-26 R.N.I.No.25359/74 పేజీలు : 16

THE BEST TELUGU WEEKLY OF NELLOREANS




# లాయర్

సంపుటి : 43 సంచిక : 45 12.04.2024, శుక్రవారం వెల : రూ. 5 /- వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంపాదకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి



# వీళ్ళు.. వాళ్ళవుతున్నారా?



## నేటి బీజేపీ.. నాటి కాంగ్రెస్ తప్పులనే చేస్తోందా? విజయం లాంటి పరాజయం దిశగా వెళ్తోంది ఎవరు?

*నిప్పులు చిమ్ముకుంటూ*
*నింగికి నే నెగిరిపోతే,*
*నిబిడాశ్చర్యంతో వీరు –*
*నెత్తురు కక్కుకుంటూ*
*నేలకు నే రాలిపోతే*
*నిర్దాక్షిణ్యంగా వీరే...*

శ్రీశ్రీ చెప్పిన ఈ మాటలు నూటికి నూరు శాతం నిజం. ఒకరు పైకి ఎదిగినంత కాలం నిబిడాశ్చర్యంతో ప్రపంచం చూస్తూనే ఉంటుంది. పొరపాట్ల కారణంగా నేలకు రాలుతున్నప్పుడు ఆశ్చర్యం స్థానంలో, నిర్దాక్షిణ్యం మొదలౌతుంది. ఈ సమాజం కనీసం జాలి కూడా పడదు. ప్రజాస్వామ్యంలో ఈ ధోరణి మరింత ఎక్కువ. నమ్మకం ఎంతగా చూపుతుందో సమాధానం కూడా అంతే స్థాయిలో చెప్తుంది. ఈ విషయాన్ని గతంలో కాంగ్రెస్ పార్టీ విస్మరించింది. అందుకు పదేళ్ళుగా ఫలితం అనుభవిస్తూనే ఉంది. అయితే భారతీయ జనతా పార్టీ మాత్రం అప్పట్లో తామే అన్నీ అన్న నమ్మకాన్ని ప్రజల్లో కలిగించినప్పటికీ, మళ్లీ పాత తప్పిదాలతోనే పాకుడు రాళ్ళ మీద నడుస్తోంది. మేలుకుని తప్పులు దిద్దుకుంటే పర్వాలేదు కానీ తప్పు ఏదీ లేదు–తప్పేదీ లేదు అనుకుంటే మాత్రం కాంగ్రెస్ పాఠాలు, మళ్ళీ బీజేపీ చదవాల్సి వస్తుంది. నాలుగు రోజులు సహవాసం చేస్తే వారు వీరౌతారన్నది జగమెరిగిన పాత సామెత. అయితే నాలుగు రోజులు సమరం చేసినా వారు వీరౌతారన్నది ఇప్పుడు భారతీయ జనతా పార్టీ నేర్పుతున్న కొత్త సామెత. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పులనే, బీజేపీ మళ్ళీ మళ్లీ చేస్తోంది. అందరూ భారతీయ జనతాపార్టీ విజయాలను చూస్తున్నారే తప్ప ప్రతి విజయం వెనుక కుప్పలుగా పేరుకు పోతున్న తప్పులను మాత్రం గమనించడం లేదు. అవి కనిపించవు కూడా. ఏనుగు మీద ఊరేగుతున్న వాడికి కింద ముళ్ళు కనపడవు. దిగాల్సిన సమయం వచ్చినప్పుడు మాత్రమే... ఈ దారిలో ఎందుకు వచ్చానా అనే పశ్చాత్తాపం మొదలౌతుంది. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోతుంది.

### పడి లేస్తున్న కాంగ్రెస్!

ఎన్టీయే కూటమి ద్వారా భారతీయ జనతాపార్టీ ఎన్నికల బరిలో నిలుస్తున్న తొలినాళ్ళలో "అదో అతుకుల బొంత" అంటూ కాంగ్రెస్ పార్టీ బీరాలు పలికింది. అందులో ఎవరూ చేరరు అంటూ జబ్బలు చరుచుకుని చెప్పుకుంది. అయితే కాంగ్రెస్ పార్టీది మేకపోతు గాంభీర్యం అని తెలియటానికి ఎన్నో రోజులు పట్టలేదు. అనతి కాలంలోనే యూపీఏ పేరిట వారు కూడా ఓ బొంత కుట్టుకోక తప్పలేదు. కొన్ని దశాబ్ధాలుగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు కేవలం ఒక రాజకీయ పార్టీగా చూడరన్నది నిర్వివాదాంశం. స్వరాజ్య ఉద్యమం మొదలుకుని ప్రజల జీవితాల్లో కాంగ్రెస్ ఓ భాగం. తిట్టుకోవాలన్నా సరే కాంగ్రెస్ పార్టీకి మించిన ప్రత్యామ్నాయం లేదు. అంతగా ప్రజల జీవితాలతో ఆ పార్టీ పెనవేసుకుపోయింది. బహుశా అందుకే కాబోలు కాంగ్రెస్ పార్టీలో మార్పు

14లో

శంఖుస్థాపన ఆహ్వానము




దేవిరెడ్డి శారద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
(సింహపురి వైద్య సేవాసమితి నిర్వహణలో)

నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమము శ్రీ క్రోధి నామ సంవత్సర చైత్ర శుక్ల సప్తమి తేదీ : 15-04-2024 సోమవారం ఉదయం 9-28 గం. నుండి 11-35 గం.వరకు (పుష్కరకాలం 10-06 గం. నుండి 10-10 గం.వరకు) దేవిరెడ్డి శారద ఛారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో మిని బైపాస్ రోడ్, BV నగర్, GVRR జూనియర్ కళాశాల ప్రాంగణం నెల్లూరు నందు జరుగును. కావున తమరు తప్పక విచ్చేసి కార్యక్రమమును జయప్రదం జేయ ప్రార్థన.

అల్పాహార విందు : ఉ. 9 గం.లకు

ముఖ్య అతిథులు:
శ్రీ దూసి రామకృష్ణ (సహ క్షేత్ర సంఘచాలక్, దక్షిణ మధ్య క్షేత్ర)
శ్రీ భరత్ కుమార్ (సహ క్షేత్ర ప్రచారక్, దక్షిణ మధ్య క్షేత్ర)

ఆహ్వానించువారు
పొన్నలూరు సీతారామి రెడ్డి, చైర్మన్: సింహపురి వైద్య సేవా సమితి
దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఫౌండర్ & చైర్మన్ : దేవిరెడ్డి శారదా ఛారిటబుల్ ట్రస్ట్
దేవిరెడ్డి ప్రభాకర రెడ్డి, జాయింట్ మేనేజింగ్ ట్రస్టీ దేవిరెడ్డి శారదా ఛారిటబుల్ ట్రస్ట్

కామన్ మ్యాన్ కి కార్పొరేట్ వైద్యం

# చేసిన మంచిని చూసి ఓటేయండి

## ప్రసన్న తనయుడు నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డి



తమ తండ్రి, కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కోవూరు నియోజక వర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ఓటేయండంటూ ప్రసన్న తనయుడు, యువనేత నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా, ఇటీవల ఇందుకూరుపేట గ్రామంలో ఆయన గడప గడపకి వెళ్లి ఈ నాలుగున్నర ఏళ్లలో రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజల కోసం చేపట్టిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వైకాపా అమలుచేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలను, మ్యానిఫెస్టో కరపత్రాలను ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రజలకు అందజేసి, రానున్న ఎన్నికల్లో కోవూరు శాసనసభ వైకాపా అభ్యర్థిగా పోటీ చేస్తున్న తమ తండ్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని, నెల్లూరు పార్లమెంట్ వైకాపా అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డిని ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, వైకాపా అభిమానులు, కార్యకర్తలు రజత్‌కు ఘనస్వాగతం పలికి తమ మద్దతు తెలిపారు.

### జగన్‌కు మరోసారి అధికారమిస్తే..

# జనం ఆస్తులేమీ మిగలవు

**బీజేపీ నేత విల్సన్ విమర్శ**



జగన్‌కు మరోసారి అధికారమిస్తే ఇక రాష్ట్రంలో జనం ఆస్తులేమీ మిగలవని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్‌డి విల్సన్ చెప్పారు. కావలి జర్నలిస్టుల క్లబ్‌లో ఆయన ఇటీవల ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రజల అభ్యున్నతి కోసం కేంద్రప్రభుత్వం ఇచ్చిన నిధులన్నీ దారిమళ్లించారని, రానున్న ఎన్నికల్లో ప్రజలు జగన్‌ను ఓడించాలని, ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేసే బీజేపీ-టీడీపీ-జనసేన కూటమి అభ్యర్థులకు విజయం చేకూర్చాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కావలిలో వైకాపా తరపున పోటీచేస్తున్న రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి ఇద్దరూ అవినీతిలో ఘనులని, వారికి ఓటేస్తే అభివృద్ధి గల్లంతేనని బీజేపీ నాయకుడు భరత్‌కుమార్ ఆరోపించారు. కిసాన్‌మోర్చా నాయకుడు కంచర్ల మురళి, కావలి పట్టణ బీజేపీ అధ్యక్షుడు బ్రహ్మానందం, నాయకులు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యం

**బీజేపీ ఆవిర్భావ దినోత్సవంలో నాయకులు**



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ-టీడీపీ-జనసేన కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బీజేపీ నాయకులు కార్యకర్తలకు సూచించారు. ఇటీవల నెల్లూరులో జరిగిన బీజేపీ ఆవిర్భావ దినోత్సవంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శీపా వంశీధర్‌రెడ్డి పాల్గొని బీజేపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6న దేశంలో కొద్దిమందితో ఏర్పాటైన బీజేపీ ఎంతో నిబద్ధత, క్రమశిక్షణతో రాణిస్తూ, ఇప్పుడు ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలున్న పార్టీగా అవతరించిందని తెలిపారు. బీజేపీ నాయకులు పి.సురేంద్రరెడ్డి, కందికట్ల రాజేశ్వరి, ఆంజనేయరెడ్డి, నరసింహానాయుడు, పెంచలయ్య, రాజేష్, యశ్వంత్ సింగ్, చిలకా ప్రవీణ్‌కుమార్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబును జనం నమ్మరు

**- మంత్రి కాకాణి**

అవకాశవాద రాజకీయాల్లో ఆరితేరిన చంద్రబాబును జనం నమ్మరని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. చంద్రబాబు జీవితమంతా మోసపూరితమేనని దుయ్యబట్టారు. ఈనెల 9న వెంకటాచలం మండలంలోని కాకుటూరు గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ, చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని, ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి, తన కొడుకు లోకేశ్‌కు మంత్రి పదవి ఇవ్వడం తప్ప నిరుద్యోగులకు చేసిందేమీ లేదని విమర్శించారు.

జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వైకాపా ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తూ ప్రజాదరణ



పొందుతోందన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా ప్రజలు వైకాపాకే పట్టం కడతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



### రూరల్ కీలకనేత

# బద్దెపూడి.. వైకాపాలో చేరిక

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కీలక నేతగా ఉన్న సీనియర్ న్యాయవాది, రాష్ట్ర ఎస్సీ సామాజికవర్గం ముఖ్యనాయకులు బద్దెపూడి రవీంద్ర తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఇటీవల నెల్లూరు పార్లమెంటు వైకాపా ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి, నెల్లూరు రూరల్ శాసన సభ వైకాపా అభ్యర్థి ఆదాల ప్రభాకరరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి తదితరుల సమక్షంలో ఆయన వైకాపాలో చేరారు. సీఎం జగన్ ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మంచికి మారుపేరు.. అభివృద్ధి ప్రదాత ఆదాల ప్రభాకరరెడ్డి ఆధ్వర్యంలో రూరల్‌లో కోట్లాది రూపాయల వ్యయంతో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి తాను వైకాపాలో చేరుతున్నానని, వైకాపా అభ్యర్థుల విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని బద్దెపూడి ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు సుధీర్‌కుమార్ రెడ్డి, స్థానిక నాయకులు షేక్ నవాబ్‌జాన్, మల్లు సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

### ప్రసన్న సమక్షంలో

# టీడీపీ నుంచి వైకాపాలోకి

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలో అమలవుతున్న ప్రజాసంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులైన పలువురు టీడీపీ అభిమానులు ఇటీవల వైకాపాలో చేరిపోయారు. కోవూరు నియోజకవర్గంలోని ఇందుకూరుపేట మండలం, జగదేవిపేట, ముదివర్తిపాలెం గ్రామాలకి చెందిన దాదాపు 200 కుటుంబాల వారు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సమక్షంలో వైకాపాలో చేరడంతో వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు బట్టేపాటి నరేందర్‌రెడ్డి, కూకటి వెంకటకృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో ఆ కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారని, రానున్న ఎన్నికల్లో వైకాపాను గెలిపించడమే ధ్యేయంగా వారు కృషిచేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

# కాకాణికి గుణపాఠం తప్పదు

## మాజీమంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి



సర్వేపల్లి నియోజకవర్గంలో మంత్రి కాకాణి అరాచకాలను తట్టుకోలేక ప్రజలు స్వచ్ఛందంగా టీడీపీలోకి తరలివస్తున్నారని, రానున్న ఎన్నికల్లో ప్రజలు కాకాణిని ఓడించి గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీమంత్రి, సర్వేపల్లి నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఇటీవల ముత్తుకూరులో వైకాపాను వీడి టీడీపీలో చేరిన మాజీ ఉప సర్పంచ్ సుంకర శ్రీనివాసులుతోపాటు 40 కుటుంబాల వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీడీపీ పట్ల పెరుగుతున్న ప్రజాదరణ చూసి కాకాణి గుండెల్లో దడ మొదలైందని, అందుకే మతిభ్రమించి పూటకో మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. అక్రమ దందాలు, భారీగా వసూళ్లు చేసుకోవడం తప్ప కాకాణి ఏనాడూ ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన దుయ్యబట్టారు.

సర్వేపల్లి నియోజకవర్గానికి, ప్రధానంగా ముత్తుకూరు మండల ప్రజలకు కాకాణి తీవ్రంగా అన్యాయం చేశారని, కంటైనర్ టెర్మినల్ మూసివేతతో దాదాపు పదివేల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమల్లో స్థానికులకు 75శాతం ఉద్యోగాలు ఇస్తామని మభ్యపెట్టి ఆ తర్వాత ఆ విషయాన్ని మంత్రి కాకాణి పట్టించుకోకపోవడం దారుణమన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు తాను 43 వేల రూపాయల మత్స్యకారేతర ప్యాకేజీని మంజూరు చేయిస్తే, కాకాణి ఇటీవల రూ. 25 వేలవంతున ప్యాకేజీ ఇచ్చి చేతులు దులుపుకున్నారని, టీడీపీ వాళ్లున్నారని చెప్పి వెయ్యి మందికి ఆ ప్యాకేజీ కూడా ఇవ్వలేదని, తమ పార్టీ అధికారంలోకి రాగానే మత్స్యకారేతర ప్యాకేజీలో మిగిలిన రూ.18 వేలను అందరికీ పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని, కంటైనర్ టెర్మినల్‌ను కొనసాగించేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# కుట్రతోనే.. 'అన్న క్యాంటీన్ల' మూత

## - వైకాపాపై టీడీపీ నేత నారాయణ ధ్వజం



వైకాపా రాజకీయ కుట్రలు చేసి, రాష్ట్రంలో పేదలకు అన్నం పెడుతున్న 'అన్న క్యాంటీన్ల'ను మూతేయించిందని మాజీమంత్రి, నెల్లూరు నగర శాసనసభ టీడీపీ అభ్యర్థి డా.పొంగూరు నారాయణ ధ్వజమెత్తారు. ఇటీవల ఆయన నెల్లూరులోని 44, 46 డివిజన్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సమస్యలను పట్టించుకోకుండా అరాచక పాలన చేస్తున్న వైకాపా రాజకీయ ఎత్తుగడలను ఇక ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపాను ఓడించాలని, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, నగర శాసనసభకు పోటీచేస్తున్న తనను ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు.

# తమ్ముడితోనే అన్న

- మెగాస్టార్ పరోక్ష సంకేతాలు
- పవన్ పార్టీకి రూ.5కోట్ల విరాళం



తన తమ్ముడు పవన్ కళ్యాణ్ పార్టీకి మెగాస్టార్ చిరంజీవి అయిదు కోట్ల రూపాయలు విరాళంగా అందజేశారు. ఏప్రిల్ 8వతేదీ సోమవారం నాడు హైదరాబాదు శివార్లలోని ముచ్చింతల్ ప్రాంతంలో "విశ్వంభర" సినిమా షూటింగులో ఉన్న చిరంజీవిని తన మరో సోదరుడు నాగబాబుతో వెళ్ళి పవన్ కళ్యాణ్ కలుసుకున్నారు. షూటింగు స్పాట్‌లోనే 5కోట్ల రూపాయల మొత్తానికి రెండు చెక్కులను తన తమ్ముడికి అందచేశారు చిరంజీవి. చిరంజీవి కాళ్ళకి నమస్కారం చేసుకున్నారు పవన్ కళ్యాణ్. తమ్ముడి ప్రేమకి ఉద్వేగానికి లోనైన చిరంజీవి పవన్‌ని ఆలింగనం చేసుకుని "ఘనవిజయం సాధించాలి" అంటూ దీవించారు. ఈ కార్యక్రమం ద్వారా తాను తన తమ్ముడు పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్‌కే మద్దతు ఇస్తున్నట్లు మెగాస్టార్ చిరంజీవి చెప్పకనే చెప్పారు. కాంగ్రెస్‌పార్టీ సభ్యుడిగా కొనసాగుతున్న చిరంజీవికి 'పద్మవిభూషణ్' ప్రకటించి బీజేపీ గాలం వేసింది. తాజాగా తన తమ్ముడి పార్టీ జనసేనకి అయిదు కోట్లరూపాయలు విరాళంగా అందచేసి చిరంజీవి కూడా తన మనోగతాన్ని బయటపెట్టారు. ఎలాగూ పవన్ కళ్యాణ్ బీజేపీతోనే వున్నాడు కాబట్టి జనసేనకు చిరంజీవి ఆశీస్సులు అందిస్తే పరోక్షంగా బీజేపీ కూడా లాభపడుతుంది. ఒకరో ఇద్దరో తప్ప తెలుగు సినిమా పరిశ్రమ అగ్రతారలందరూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నారు. అయితే, సినిమా హీరోలకి మించిన ఫ్యాన్ ఫాలోయింగ్ తమ నాయకుడు జగన్‌కి ఉందని వైసీపీ శ్రేణులు చెప్తున్నారు. అగ్రతారలంతా కట్టకట్టుకుని వచ్చినా తమ నాయకుడిని ఏమీ చేయలేరన్నది వారి ధీమా.

## జనసేనానితోనే మెగా అభిమానులు!

మెగాస్టార్ చిరంజీవి కుటుంబంలో అందరూ పెద్ద స్టార్‌లే. చిరంజీవి, పవన్ కళ్యాణ్, రామ్‌చరణ్, అల్లు అర్జున్, వరుణ్ తేజ్, సాయి ధరమ్‌తేజ్, వైష్ణవ తేజ్ ఇలా అందరూ ఎవరి స్థాయిలో వాళ్ళు పెద్ద హీరోలే. అటు సినిమా రంగంతో పాటుగా వీరందరికీ కూడా పెద్దదిక్కు చిరంజీవే. ఇప్పుడు చిరంజీవే స్వయంగా తమ్ముడికి డబ్బులిచ్చి మరీ దీవించి పంపారు కాబట్టి, ఇక మేమంతా పవనన్నతోనే అని మెగా అభిమానులు ప్రకటించుకుంటున్నారు. భారీస్థాయిలో ఉన్న మెగా అభిమానులు జనసేనానికి మద్దతు తెలపడం పట్ల జనసేనతో పొత్తులో ఉన్న బీజేపీ, టీడీపీ పార్టీల నాయకులు సంబరపడిపోతున్నారు. ఈరోజుల్లో కూడా సినిమా వాళ్ళ ప్రభావం రాజకీయాలపైన ఎంతుందో చూడాలంటే జూన్ 4వ తేదీ దాకా వేచి ఉండాల్సిందే!







లాయర్
ఏప్రిల్ 12, 2024

# నోరూరించే పండ్లు!.. రసాయనాలతో కడగండ్లు!

ప్రకృతి మానవుడికి ప్రసాదించిన గొప్ప వరం..పండ్లు. మంచి ఆరోగ్యానికి అవి ఎంతగానో ఉపయోగపడతాయి. అందుకే పండ్లు బాగా తినండి..ఆరోగ్యంగా ఉండండి అని మన పెద్దలు చెప్తూ ఉంటారు. అయితే, ఇప్పుడా కాలం పోయింది. పండ్లు తింటే ఆరోగ్యంగా ఉంటామన్న గ్యారంటీ ఏమీ లేదు. ఎక్కడ చూసినా కల్తీలు, నాశిరకం తిండ్లు వెల్లువెత్తుతున్న నేటి సమాజంలో 'మంచి పండ్లు' దొరుకుతాయనుకోవడం కూడా కేవలం ఒక భ్రమగానే ఉంటోంది. డబ్బులిచ్చి మరీ అనారోగ్యాన్ని చేతులారా మనమే కొనుక్కుంటున్నామా అనిపిస్తోంది. ఇది, ఏ ఒక్కచోటో కాదు, దేశవ్యాప్తంగా అనేక మార్కెట్లలో ఈ బాగోతం నడుస్తూనే ఉంది. అనేకమంది వ్యాపారులు తమ స్వలాభం కోసం, ఏదోఒక విధంగా కోట్లు సంపాదించాలనే స్వార్థంతో ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టేస్తున్నారు. ఆరోగ్యకరమైన పండ్లను కూడా రసాయనాలతో కలిపి అటు వాటినీ, ఇటు ప్రజల ఆరోగ్యాన్ని కూడా నాశనం చేస్తున్నారు. ఎవరెటుపోతే మాకేం..మాకు కావాల్సింది డబ్బే అన్న నినాదంతో, అక్రమవ్యాపారులు పండ్ల వ్యాపారాన్ని కూడా విషతుల్యం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యానికి ముప్పు అని తెలిసినా కల్తీవ్యాపారులు పట్టించుకోవడం లేదు. అడ్డదారుల్లో రసాయనాలను వినియోగిస్తూనే ఉన్నారు. ఆ విషయం తెలిసి పండ్ల మార్కెట్లపై అధికారులు దాడులు చేస్తున్నా, జరిమానాలు విధిస్తున్నా లెక్కచేయడం లేదు. అలాంటి అనైతిక, అక్రమ వ్యాపారాలు చేయొద్దని ఒకవైపు న్యాయస్థానాలు, మరోవైపు ప్రభుత్వాలు ఎన్నిసార్లు హెచ్చరిస్తున్నా అక్రమార్కుల తీరు మారడం లేదు. ప్రజారోగ్యాన్ని మట్టుపెడుతున్న ఇలాంటి అక్రమవ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటే తప్ప, దేశంలో ఈ దుస్థితి మారేలా లేదు. అందులోనూ ఈ వేసవిలో రకరకాల పండ్లకు మార్కెట్లో డిమాండ్ బాగా ఉంటుంది. ఇదే అదనుగా వ్యాపారులు తమ అక్రమార్జనకు తెరతీస్తున్నారు. ముఖ్యంగా ఈ సీజన్‌లో మామిడిపండ్లు చూస్తే ఎవరికైనా నోరూరుతుంది. మధుర ఫలంగా పేరుగాంచిన మామిడిపండ్లు బంగారు రంగుతో నిగనిగలాడుతుంటాయి. తీరా వాటిని కొని, ఇంటికి తీసుకు వెళ్ళి తింటే.. ఇంట్లో ఉన్న బంగారాన్ని కూడా ఆసుపత్రులకు పెట్టాల్సిన దుస్థితి. ఎందుకంటే, మార్కెట్లోకి వచ్చే అనేక పండ్లలో అధికశాతం విషపూరితమైన రసాయనాలతో ఉంటున్నాయని ఆహారభద్రతా అధికారులు కూడా హెచ్చరిస్తున్నారు. పండ్లు పక్వానికి రాకముందే, అవి మంచి రంగుతో నిగనిగలాడుతూంటే ఎక్కువమంది కొంటారనే దురాశతో అక్రమవ్యాపారులు రహస్యంగా వాటిని రసాయనాలతో కలిపి, అసహజమైన రీతిలో వాటిని పక్వానికి వచ్చేలా చేస్తున్నారని, కనుక వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలని చెప్తున్నారు. మెరిసిపోయే యాపిల్, పసుపువర్ణంలో మామిడి, పసుపుపచ్చగా ఉండే అరటిపండ్లు వంటివి.. అలా మంచి రంగుతో అందరినీ ఆకట్టుకునేలా, తద్వారా తమ వ్యాపారం మూడు కాయలు.. ఆరుపండ్లు అన్నట్లుగా జరిగేలా వ్యాపారులు ఈ మోసాలకు పాల్పడుతున్నారు.

వాస్తవానికి సాధారణ ప్రజలే కాదు, విజ్ఞులైనవారు కూడా మార్కెట్లలో తరచూ మోసపోతూనే ఉంటారు. అందమైన పండ్ల మాటున అనారోగ్యం పొంచి ఉంటుందని ఎవరనుకుంటారు?.. కానీ, ఈ కలికాలంలో.. కల్తీకాలంలో, వ్యాపారుల మాయాజాలంలో ఏది అసలీయో..ఏది కల్తీయో కనిపెట్టడం అంత సులభం కాదు. రానురాను రసాయనాలు లేని పండ్లు దొరకడం కూడా కష్టంగానే ఉంటోంది. అందరూ ఎక్కువగా కోరుకునే మామిడి, పైనాపిల్, సపోటా, ద్రాక్ష, బొప్పాయి వంటి పండ్లు కూడా మార్కెట్లలో చూసేందుకు భలే బాగుంటున్నా, వాటిని త్వరగా మగ్గబెట్టేందుకు కాల్షియం కార్బైడ్, ఇథిలిన్ వంటి రసాయనాలు వాడుతున్నారని, దాంతో వాటిలో ఉండే పోషకపదార్థాలు కూడా దెబ్బతిని, తిన్నవారికి జబ్బులు వస్తున్నాయని, అలాంటి పండ్లను తినడం వల్ల వాంతులు, విరోచనాలు, జీర్ణకోశ వ్యాధులు, కిడ్నీ జబ్బులు వంటివెన్నో వస్తాయని, కనుక జాగ్రత్త తప్పదంటున్నారు నిపుణులు. అందువల్ల రసాయనాలు కలిపిన పండ్లను గుర్తించాలని, మామూలు పండ్లకి-రసాయనాలు కలిపిన పండ్లకీ తేడా ఉంటుందని పేర్కొంటున్నారు.

ఎందుకైనా మంచిది.. మార్కెట్ నుంచి తెచ్చుకున్నాక ఆ పండ్లను ఉప్పునీటిలో కొంతసేపు బాగా నానబెట్టి, ఆ తర్వాత శుభ్రం చేసుకుని తినడం కొంతలో కొంతైనా శ్రేయస్కరమని సూచిస్తున్నారు. ఏదేమైనా ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే ఇలాంటి మోసాలను, అరికట్టేందుకు ప్రభుత్వాలు మరింత కఠినచర్యలు తీసుకోవాల్సి ఉంది. అవసరమైతే, చట్టాలను సవరించైనా సరే, ఈ అక్రమాలను నిరోధించాల్సి ఉంది.

# నల్లపరెడ్డి సోదరులు ఇంత దిగజారాలా?

మొన్నీమధ్య టీవీలలో ఒక వార్త హల్‌చల్ చేసింది. ఇటీవల వైసీపీ నుండి టీడీపీలోకి వెళ్ళి కోవూరు శాసనసభ అభ్యర్థిగా పోటీచేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి భార్య ప్రశాంతిరెడ్డికి సంబంధించిన ఫోన్ సంభాషణ ఆడియో లీకయ్యింది అన్నది ఆ వార్త సారాంశం. నల్లపరెడ్డి ప్రసన్న తమ్ముడు రాజేంద్రతో అప్పుడెప్పుడో ఆమె మాట్లాడిన మాటల సారాంశం మొత్తం టీవీ వాళ్ళు వేశారు. ఆ మాటలన్నీ నేను బాగా విన్నాను. ఆమె మాట్లాడిన మాటల్లో నాకేం తప్పు కనపడలేదు. ఆమెను దోషిగా చూపించేంత విషయం ఆ మాటల్లో నాకేం వినిపించలేదు. మరి నల్లపరెడ్డి సోదరులిద్దరూ మధ్యలో సాయిరెడ్డిని కూర్చోబెట్టుకుని మీడియా వాళ్ళ ఎదురుగా ఆ ఫోన్‌కాల్‌పైన అంత రాద్ధాంతం ఎందుకు చేశారో నాకర్థం కాలేదు. కుటుంబ విలువలని గౌరవించే మహిళగా తన సోదర సమానుడైన రాజేంద్రతో మనసు విప్పి మాట్లాడితే.. దాన్ని కూడా రాజకీయాలకి వాడుకోవడమంటే అంతకంటే పనికిమాలినతనం మరోటి లేదు. గతంలో తన అన్నపైన స్వయంగా తానే చేసిన విమర్శలు, రాసిన ఉత్తరాలు, పెట్టిన వీడియోల గురించి రాజేంద్రే ప్రశాంతి రెడ్డితో ప్రస్తావించాడు. ఆ ప్రస్తావన నల్లపరెడ్డి సోదరుల స్థాయిని ఎంత దిగజార్చిందో వారికి అర్థం కాకపోవడం విచారకరం. స్వార్థ రాజకీయాల కోసం తమ కుటుంబంలోని మహిళనే అప్రతిష్ట పాలు చేయాలని ప్రసన్న చేస్తున్న ప్రయత్నం ఆయనకే నష్టం చేస్తుందన్న విషయం ఆయన గ్రహించాలి!

**పి. వేణుగోపాలరెడ్డి,**
**రిటైర్డ్ ఇంజనీరు, హైదరాబాదు.**

ఈ-మెయిల్
ప్రజావాణి
lawyerpatrika@gmail.com
WhatsApp +91 98663 14741

# క్రమశిక్షణకి చిరునామా మా రత్నం అయ్యవారు!

మా రత్నం అయ్యవారు చనిపోయారని తెలిసి ఒక్క క్షణం షాకయ్యాను. నేను ఆయన వద్ద ట్యూషన్ చెప్పించుకున్నాను. ముఖ్యంగా ఆ రోజుల్లో మాలాంటి ఆడపిల్లలు ట్యూషన్‌లకి వెళ్లి చదువుకోవాలంటే మా పెద్దోళ్ళు భయపడేవాళ్ళు. అలాంటిది మీ పిల్లల భద్రతకు నేను గ్యారంటీ అని మా పేరెంట్స్‌కి ధైర్యాన్ని ఇచ్చింది మాత్రం మా రత్నం అయ్యవారే. ఆయన పాఠం ఎంత చక్కగా చెప్పేవారో, తప్పు చేసినవారికి గుణపాఠం కూడా అంతే స్థాయిలో చెప్పేవారు. అయిదు గంటలకి క్లాసు అంటే నాలుగు యాభైకే ఆయన వాకిట ముందుండేవాళ్ళం. రెండు నిమిషాలు ఆలస్యమైనా లోపలకి రానిచ్చేవారు కాదు. క్రమశిక్షణకు చిరునామా రత్నం అయ్యవారు. తన దగ్గర చదువుకునే వారికి ఏం కావాలో రత్నం అయ్యవారికి బాగా తెలుసు. నా లాంటి వారిని ఎంతోమందిని తీర్చిదిద్దిన మా అయ్యవారు ఇక లేరంటే నమ్మలేకున్నాను. ఆయన ఆత్మకి శాంతికలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను!

**ఆర్. హిమబిందు, కాలిఫోర్నియా, యుఎస్ఏ.**




# 'క్రోధి' వచ్చింది..కోపం తగ్గించుకోండి!

ఉగాది పండుగ కూడా వచ్చేసింది. ఈనెల 9న ఉగాది పర్వదినం రోజున రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఉగాది వేడుకలు పర్వాలేదు..బాగానే జరిగాయి. ప్రజలు కొత్త తెలుగు సంవత్సరారంభాన్ని ఘనంగానే స్వాగతించారు. ఒకవైపు ఎండల దాడి.. మరోవైపు ఎన్నికల వేడిలో..ఈసారి ఈ వేడుకల్లో అనుకున్నంత ఉత్సాహం కనిపించలేదు. దేవాలయాలకు వెళ్ళడం, ఈ ఏడాదంతా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడు స్వామీ..అంటూ మొక్కుకోవడం అన్నీ షరా మామూలుగానే జరిగిపోయాయి. ఇళ్ళలో ఉగాది పచ్చళ్ళు చేసుకున్నారు కానీ, చాలాచోట్ల వేపపూత, మామిడిపిందెలు దొరక్క ఇబ్బందులు పడ్డారు. గతంలో ఇవన్నీ అందరికీ ఉచితంగానే లభించాయి కానీ, ఇప్పుడా ఉచితాలు మాత్రం అలభ్యం. పక్కింటికి వెళ్ళి నాలుగు మామిడాకులు కోసుకోవడం, వీధిలో వేపచెట్టెక్కి వేపపూత తెచ్చుకోవడం ఈ కాలంలో చాలామందికి నామోషీ అయిపోయింది. అంగట్లో దొరుకుతాయి కదా అని, డబ్బులు పెట్టి కొనుక్కోవడం ఫ్యాషనైపోయింది. ఇక పట్టణాలు, నగరాల్లో కవులకు ఇది పెద్దపండుగ లాంటిది కనుక, అనేకసంస్థల వారు ఉగాది ఎప్పుడొస్తుందా అని కాసుకుని ఉంటారు. కవుల సంగతి ఇక చెప్పనే అక్కరలేదు. కవి సమ్మేళనాలు ఎక్కడ జరుగుతాయా?..ఎవరు సన్మానాలు చేస్తారా అని ఎదురుచూస్తుంటారు. రాజకీయ నాయకులు ప్రచారాల్లో తలమునకలై ఉన్నట్లే, ఇళ్ళల్లో పిలకాయలు తమ ఆటపాటల్లో మునిగి తేలుతుంటారు.

## షడ్రుచుల సమ్మేళనం.. ఉగాది

'ఉగాది' అంటే యుగానికి ఆది... అని శాస్త్రవచనం. పూర్వకాలంలో 'సోమకాసురుడు' అనే రాక్షసుడు వేదాలను అపహరించి సముద్రగర్భంలో దాక్కున్నాడని, విష్ణుమూర్తి మత్స్యావతారంతో వెళ్ళి సోమకుడిని వధించి, ఆ వేదాలను బ్రహ్మదేవుడికి అప్పగించాడని, దాంతో బ్రహ్మ తిరిగి సృష్టికి శ్రీకారం చుట్టడంతో ఆ రోజును 'యుగాది'గా పిలుస్తారని పురాణాలు చెప్తున్నాయి. సృష్టి ప్రారంభమైన రోజు కనుక అది యుగాది..అదే ఉగాది అయింది. ప్రతిఏటా చైత్రమాసం, శుక్లపక్ష పాడ్యమి రోజున ఉగాది వస్తుంది. అందుకే ఉగాదిని ఒక పండుగగా చేసుకోవడం మన ఆనవాయితీ. అంతేకాదు, ఉగాది అంటే షడ్రుచుల సమ్మేళనం అని, మానవ జీవితానికిదో ప్రతీక అనీ అంటారు. మానవ జీవితమే ఆరు రుతువుల సమ్మేళనమని, ఆరు రుచుల కలబోత అనీ, కొత్త ఆశలే వసంతమని, భవిష్యత్తు కూడా నవవసంతంలా వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ పండుగ చేసుకోవడం తెలుగువారికి కొత్తేమీ కాదు. ఏడాదంతా హాయిగా ఉండాలని, జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను సమంగా చేసుకుని ముందుకు పయనించాలని నిశ్చయించుకుంటారు. షడ్రుచుల సమ్మేళనంతోనే ఉగాది పచ్చడి కూడా చేసుకుంటారు. వేపపూలు, మామిడికాయ, కొత్తబెల్లం, కొత్త చింతపండు, చెరకుముక్కలు, అరటి పండు, చిటికెడు ఉప్పు, కాస్తంత నెయ్యి కలిపి మధురాతి మధురంగా ఉగాది పచ్చడి చేసుకునేవారు. అయితే, ఇప్పుడలాంటివి పట్టణాలు, నగరాల్లో పెద్దగా కనిపించడం లేదు. పాతకాలం నాటి సంప్రదాయ పద్ధతులతో పండుగలు చేసుకోవడమన్నది ఇప్పుడు దాదాపు కనుమరుగైపోతుండడం బాధాకరం. ఎంతో ఇష్టంగా తినే అప్పచ్చులు కూడా ఇళ్ళల్లో చేసుకునేవారు కరువైపోతున్నారు. అన్నీ అంగళ్లలో కొనుక్కొని సంబరపడిపోతున్నారు. ఫోన్లమీద, టీవీల మీద ఉన్న శ్రద్ధ జీవితాలకు శుభం కలిగించే పండుగల మీద, నాటి ఆచారాలు..సంప్రదాయాల మీద లేకుండా పోతోందని ఎవరైనా అంటే...వారిని గుర్రుగా చూస్తున్నారు.

## కోపంతో సాధించేదేమీ ఉండదు

ఈ ఉగాది పేరు..క్రోధి. 'క్రోధి' నామ ఉగాది కాబట్టి..క్రోధంగానే ఉంటుందని, కాబట్టి ప్రజలు కోపం తగ్గించుకుని సంయమనం పాటించి కుటుంబాల్లో కలతలు రాకుండా చూసుకోవాలని పంచాంగకర్తలు సూచిస్తున్నారు. ఈ ఏడాది కోపతాపాలతో పచ్చని సంసారాల్లో వేదనలు మొదలవుతాయని, గ్రహాల స్థితిగతులు పెద్దగా బాగా లేవు కనుక శుభాలను కూడా పెద్దగా ఆశించలేమంటున్నారు జ్యోతిష్కులు. దేశాల మధ్య యుద్ధాలు, వైరుధ్యాలు బాగా పెరుగుతాయని, మనదేశంలో వర్షాలు సరిగా కురవవని, రాష్ట్రంలో లేనిపోని అలజడులు, అశాంతి వాతావరణం ఉంటుందని, రాజకీయాల్లో ఆటుపోట్లు తప్పవని చెప్తున్నారు. క్రోధి..వాతావరణం, గ్రహబలాలు, దైవానుకూలాలను లెక్కవేసి పండితులు పంచాంగ శ్రవణాల్లో ఇలాంటివన్నీ చెప్పారు. దైవానుగ్రహంతో కొన్ని మేళ్ళు కూడా జరుగుతాయన్నారు. అయితే, అన్నీ అచ్చుగుద్దినట్లు అలాగే జరుగుతాయా అన్నది చెప్పలేం కానీ, ముందస్తు జాగ్రతగా ఆవేశకావేషాలు తగ్గించుకోవడంలో తప్పులేదు.

నిదానం ప్రదాన మనీ, తన కోపమె తన శత్రువు..తన శాంతమె తనకు రక్ష అని పద్యకారులు ఊరకే అనలేదు. అన్నీ అనుభవించి చెప్పే మాటలే అవి. ఏదేమైనా కోపం తగ్గించుకోవాలన్నదే సూచన. సహనం, సంయమనం వల్ల ఎంతటి క్లిష్టమైన సమస్యనైనా పరిష్కరించుకోవచ్చు. క్రోధం వల్ల కష్టాలు పెరుగుతాయే తప్ప తరిగేదేమీ ఉండదు. చీటికీమాటికీ కోపపడి చివరికి సాధించేదేమీ ఉండదు. కాబట్టి.. ఒకరని కాదు.. అందరూ.. అన్ని రంగాల్లోని వారూ కోపం తగ్గించుకుని, విజ్ఞతతో వివేకంతో వ్యవహరిస్తే, అదే మనల్ని మంచిదారిలో నడిపిస్తుందనేది సారాంశం!..

- రాజశ్రీ

# ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం

## కలిగిరిలో.. విపిఆర్ ఎన్నికల ప్రచారం

ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని నెల్లూరు పార్లమెంటు ఎన్డీఏ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఉదయగిరి శాసన సభ నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్‌తో కలిసి కలిగిరి మండల కేంద్రంలో వేమిరెడ్డి ఇటీవల ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. చిరు వ్యాపారులను ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రతి దుకాణంలోకి వెళ్ళి వారితో ముచ్చటిస్తూ కరపత్రాలు అందిస్తూ ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్‌ను గెలిపించాలని విన్నవించారు. ఈ సందర్భంగా చిరువ్యాపారుల నుంచి, ప్రజల నుంచి వారికి మంచి స్పందన లభించింది. అనేకమంది తమ సమస్యలను, వైకాపా ప్రభుత్వంలో పడుతున్న ఇబ్బందులను వారి దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై స్పందించిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కాకర్ల సురేష్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసమే



తాము రాజకీయాల్లోకి వచ్చామని, తాము గెలిచిన వెంటనే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. కలిగిరి ప్రాంతంలో ప్రజలు సాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గెలిచిన వెంటనే తప్పకుండా ఇక్కడి ప్రజలకు నీటి వసతి ఏర్పాటు చేస్తామని తెలిపారు. వేమిరెడ్డి మాట ఇస్తే మర్చిపోవడం జరగదని, ఆ విషయం గుర్తుపెట్టుకోవాలని విపిఆర్ ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు. తొలుత, కలిగిరి పట్టణంలోని శ్రీ కలుగోళమ్మ అమ్మవారిని వారు దర్శించుకుని పూజలు చేశారు.

# వచ్చేది మన ప్రభుత్వమే!

## గుడ్లూరు సమావేశంలో విపిఆర్ ధీమా



రానున్న ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చేది తమ ఉమ్మడి ప్రభుత్వమేనని నెల్లూరు పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల ఆయన కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి కందుకూరు నియోజకవర్గంలోని గుడ్లూరు కళ్యాణ మండపంలో మండల స్థాయి నాయకుల సమావేశంలో పాల్గొని వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైకాపా అరాచకాలు ఆగాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని, ప్రజలు రానున్న ఎన్నికల్లో టీడీపీకి ఘనవిజయం సాధించిపెట్టాలని కోరారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వృద్ధులకు, వితంతువులకు 4వేల రూపాయల పెన్షన్ అందిస్తారని, వలంటీర్ల వ్యవస్థ ద్వారానే ఇంటింటికి పెన్షన్లు అందిస్తారని స్పష్టం చేశారు. నెల్లూరు ఎంపీగా తాను గెలిస్తే పరిశ్రమల స్థాపనకు కృషిచేసి జిల్లా అభివృద్ధికి పాటు పడతామన్నారు. ప్రతి ఒక్కరు కందుకూరు ఎమ్మెల్యేగా నాగేశ్వరరావును, ఎంపీగా తనను గెలిపించాలని అభ్యర్థించారు. తొలుత, మండల టీడీపీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు ఆధ్వర్యంలో వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం కమ్మపాళెంలోని రామాలయం, వడ్డె పాళెంలోని అంకమ్మ తల్లి ఆలయాల్లో పూజలు చేశారు. గుడ్లూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పారా జనార్ధన్, కందుకూరు మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ చెరుకూరి సూర్యనారాయణ, వలేటి నరసింహం, గుండ్లపాలెంకు చెందిన చెవుటూరి రమేష్, చెంచయ్య, అమ్మవారిపాలెం వాసులు విపిఆర్-ఇంటూరిల సమక్షంలో టీడీపీలో చేరారు.



# పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తా

## మాజీమంత్రి, నెల్లూరు నగర టీడీపీ అభ్యర్థి నారాయణ

తమకు ఇళ్ళు కట్టడమే కానీ, కూల్చడం తెలియదని, రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తామని మాజీమంత్రి, నెల్లూరు నగర టీడీపీ అభ్యర్థి డా.పొంగూరు నారాయణ అన్నారు. ఈనెల 7న ఆయన నగరంలోని 45వ డివిజన్ గనిగుంట ప్రాంతంలో పర్యటించి ప్రజలను కలసి మాట్లాడుతూ, తెలుగు దేశం పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. టీడీపీ విజయం సాధించి అధికారంలోకి వస్తే, చంద్రబాబునాయుడు సారథ్యంలో నెల్లూరును స్మార్ట్ సిటీ చేసే బాధ్యత తీసుకుంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు సర్వేపల్లి కాలువకట్టపై ఇళ్లన్నీ తీసేస్తారని తప్పుడు ప్రచారం చేశారని, కానీ తాను ఒక్క ఇంటిని కూడా తొలగించలేదన్నారు. ఆ తర్వాత వైకాపా వాళ్ళే అక్కడ ఎన్నో ఇళ్లను తొలగించారన్నారు. అనంతరం నగర్ డెప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో దార్ల వెంకటేశ్వర్లు, వారి మిత్ర బృందం నారాయణ సమక్షంలో టీడీపీలో చేరగా, వారికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆయన సాదరంగా ఆహ్వానించారు. ప్రతిఒక్కరూ టీడీపీ గెలుపుకు కృషిచేయాలని ఆయన కోరారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తే అటు కేంద్రం నుంచి, ఇటు రాష్ట్రం నుంచి నిధులు మంజూరుచేయించి, నెల్లూరు సమస్యలన్నీ తీరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ, టీడీపీతోనే రాష్ట్ర భవిష్యత్తు ఉంటుందనే నిర్ణయంతో టీడీపీలో చేరిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.








# కావలిలో విపిఆర్‌కు..బ్రహ్మరథం

నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇటీవల కావలికి వచ్చినప్పుడు, కావలి ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. టీడీపీ, బీజేపీ, జనసేన కార్యకర్తలు, అభిమానులు బాణా సంచా పేలుస్తూ.. గజమాలలు వేస్తూ, శాలువాలు కప్పుతూ, టిడిపి నేతలకు ఘనస్వాగతం పలికారు. కావలి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి, కావలి నియోజకవర్గ టిడిపి నాయకులు మాలేపాటి సుబ్బానాయుడు, జనసేన నాయకులు అలహరి సుధాకర్‌లతో కలసి విపిఆర్ 11వ వార్డులో ప్రజలను కలసి ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించేలా ప్రజలు తమను ఆశీర్వదించాలని కోరారు. టీడీపీ గెలిస్తే, చంద్రబాబునాయుడు సారథ్యంలో అమలుచేయనున్న సూపర్ సిక్స్ పథకాలను వారు ప్రజలకు వివరించారు. కావలి పట్టణం అభివృద్ధి చెందాలన్నా, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించాలన్నా తెలుగుదేశం పార్టీ విజయం సాధించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




# కొత్త ఎస్పీ..వచ్చారు



నెల్లూరుజిల్లాకు కొత్త ఎస్పీగా ఆరిఫ్ హఫీజ్ ఇటీవలే బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పరిస్థితులపై అధికారులతో చర్చించి, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలను చర్చించారు. మొన్నటిదాకా జిల్లా ఎస్పీగా పనిచేస్తున్న తిరుమలేశ్వరరెడ్డిని కేంద్ర ఎన్నికల సంఘం బదిలీ చేయడంతో, ఆ స్థానంలో ఆరిఫ్ హఫీజ్ వచ్చారు. 2015 బ్యాచ్‌కు చెందిన ఆయన, తొలి పోస్టింగ్‌లోనే నర్సీపట్నం ఏఎస్పీగా చేరి, ఆ తర్వాత రంపచోడవరం ఓఎస్డీగా విధులు నిర్వహించారు. అనంతరం, గుంటూరు రూరల్, అర్బన్ జిల్లాల సెబ్ ఏఎస్పీగా కూడా పనిచేశారు. జిల్లాల పునర్విభజన తర్వాత గుంటూరు ఎస్పీగా పనిచేసి, ఇంటెలిజెన్స్ విభాగానికి బదిలీ అయ్యారు. తాజా బదిలీల్లో ఆయన అక్కడినుంచి నెల్లూరు జిల్లా ఎస్పీగా నియమితులయ్యారు.

# రెడ్‌క్రాస్‌కు రూ. 42లక్షల వైద్యపరికరం



నెల్లూరులోని రెడ్‌క్రాస్ రక్తనిధికి విర్ఫో ఫౌండేషన్ సీఈఓ తిరుమూరు ప్రవీణ సుమారు 42 లక్షల రూపాయలు విలువచేసే సెంట్రీఫ్యూజ్ కాంపొనెంట్ సెపరేటర్..అనే ఆధునిక వైద్యపరికరాన్ని వితరణగా అందజేశారు. రక్తనిధికి, రెడ్‌క్రాస్ క్యాన్సర్ ఆసుపత్రికి కావాల్సిన పరికరాలను కూడా త్వరలోనే అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కన్వీనర్ అజయ్‌బాబు, జిల్లా కార్యదర్శి మస్తానయ్య, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిశంకర ధ్యానమందిరంలో..ఉగాది ఉత్సవాలు



నెల్లూరు, పొగతోటలోని ఆదిశంకర ధ్యానమందిరంలో ఈనెల 9న 'క్రోధి' నామ సంవత్సర ఉగాది వేడుకలు వైభవంగా జరిగాయి. ప్రముఖ జ్యోతిష్య శాస్త్ర పండితులు బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు పంచాంగం విశ్లేషణ చేశారు. అనంతరం, చక్రాల వారి ట్రస్ట్–ఆదిశంకర ధ్యానమందిరం కమిటీ తరఫున ఆయన్ను ఘనంగా సత్కరించారు. చక్రాల ఆనంద్‌కుమార్, నరసింహం దంపతులతో పాటు, పినాకిని విద్యాపీఠం సభ్యులు, ట్రస్ట్ సభ్యులు, మందిర కమిటీ సభ్యులు ఎం.లక్ష్మీ నరసింహారావు, గన్నవరం ప్రభాకర్‌శర్మ, ఇసుకపల్లి కామేశ్వరప్రసాద్, హరి ప్రసాదరావు, అన్నవరం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. స్వామి సమయానంద వందన సమర్పణ గావించారు. వచ్చినవాళ్ళందరికీ నిర్వాహకులు ఉగాది ప్రసాదంతో పాటు, పంచాంగం, తెలుగు క్యాలెండర్ అందజేశారు.

## నెల్లూరు కబుర్లు

# వాకర్స్ సమస్యలు పరిష్కరిస్తాం

## విపిఆర్ హామీ



నెల్లూరులోని వాకర్స్ అందరూ తెలుగుదేశం పార్టీని ఆదరించి, రానున్న ఎన్నికల్లో టీడీపీకి ఘనవిజయం సాధించిపెట్టాలని నెల్లూరు పార్లమెంట్ ఎన్డీఏ ఎంపీ అభ్యర్థి శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. ఇటీవల ఆయన నెల్లూరులోని వాకర్స్‌తో కలిసి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే జరిగే మేలును వివరించారు. వైకాపా ప్రభుత్వంలో సామాన్యుల సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. టీడీపీని గెలిపిస్తే సమస్యలన్నీ తీరుతాయని, చంద్రబాబు నాయకత్వంలో నెల్లూరు ఎంతో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ సందర్భంగా స్టేడియంలో వసతుల కల్పన విషయాన్ని, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# 'కృష్ణచైతన్య'లో.. మెగా జాబ్ ఫెయిర్

- ఉద్యోగాలకు 150 మంది ఎంపిక




నెల్లూరు సమీపంలోని కాకుటూరులో ఉన్న కృష్ణచైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఇటీవల మెగా జాబ్ ఫెయిర్ జరిగింది. దాదాపు 550 మంది విద్యార్థులు 16 కంపెనీల వారు నిర్వహించిన ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు. వారిలో 150మంది విద్యార్థులు పలు ఉద్యోగాలకు ఎంపిక కావడంతో, ఆ విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు డా.ఆర్వి కృష్ణారెడ్డి, పి. రానా ప్రమోద్‌రెడ్డి అభినందించారు. తమ కళాశాల నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో ఇంత ఎక్కువమంది ఒకేసారి ఉద్యోగాలు పొందడం సంతోషంగా ఉందమారుమూల గ్రామాల నుంచి హాజరైన గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఈ జాబ్ ఫెయిర్‌లో ఉద్యోగాలు సాధించడం ఆనందదాయకమన్నారు. కళాశాల డీన్‌లు మల్లికార్జునయ్య, టి జ్యోతి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రసాద్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ భాను చంద్రరెడ్డి పర్యవేక్షించారు.




## శ్రీ రాజరాజేశ్వరిదేవి అమ్మవారికి..

# బంగారుసరుడు



నెల్లూరు దర్గామిట్టలో కొలువైవున్న శ్రీ రాజరాజేశ్వరిదేవి అమ్మవారికి దాతలు గంటా రమణయ్యనాయుడు దంపతులు ఇటీవల రూ. 3.68 లక్షలు విలువైన 52.600 గ్రాముల బంగారుసరుడును అమ్మవారికి కానుకగా సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా దాతలు ఆలయ ఇఓ వెంకటసుబ్బయ్యకు ఆ ఆభరణాన్ని అందజేశారు



# ఇఫ్తార్ విందులో..ఆదాల

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 29వ డివిజన్ గాంధీనగర్‌లో ఉన్న పెద్దమసీదులో ముస్లిమ్ సోదరులు ఇటీవల నిర్వహించిన ఇఫ్తార్ విందులో వైకాపా రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిమ్ సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నగర అధ్యక్షుడు సన్నపురెడ్డి పెంచలరెడ్డి, నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, కార్పొరేటర్ షేక్ సత్తార్‌తో పాటు షేక్ జాకీర్, రియాజ్, షంషీద్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

# 18 నుంచి.. వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు




నెల్లూరు మూలాపేటలోని రుక్మిణీదేవి–సత్యభామాదేవి సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో ఈనెల 18 నుంచి అత్యంత వైభవంగా బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆలయాన్ని శోభాయమానంగా అలంకరించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ నిర్వాహకులు అన్ని సదుపాయాలు ఏర్పాటుచేస్తున్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లకు ప్రారంభసూచకంగా వేదపండితులు, ఆలయ అర్చకులు ప్రత్యేకపూజలు చేసి సంప్రదాయబద్ధంగా ఆలయ ప్రాంగణంలో గుంజను ప్రతిష్ఠించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త..ధర్మకర్తల మండలి ఛైర్మన్ మజ్జిగ చంద్రమౌళిరెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి వి.గిరికృష్ణ తదితరుల సమక్షంలో ఈ వేడుక జరిగింది.

# సాయిదర్బార్‌లో..అఖండ సాయి నామ సంకీర్తన



నెల్లూరు బాలాజీనగర్ శివారుల్లో ఉన్న సాయిదర్బార్ అద్దాల మందిరంలో ఈనెల 8న అఖండ సాయినామ సంకీర్తన భక్తిశ్రద్ధలతో జరిగింది. ఓం సాయి–శ్రీసాయి–జయజయ సాయి.. అంటూ భక్తుల సాయి నామోచ్చారణలతో మందిర ప్రాంగణం మార్మోగింది. అనంతరం, శ్రీ సాయినాథునికి కన్నులపండువగా పూలంగి సేవ నిర్వహించారు. ఉగాది, శ్రీరామనవమి పండుగలను పురస్కరించుకుని సాయి మందిరంలో ఈనెల 15వ తేదీ వరకు జరిగే వేడుకల్లో భాగంగా, ప్రతిరోజూ సాయినాథునికి ప్రత్యేక పూజలు, అలంకారాలు చేస్తున్నారు. పెద్దసంఖ్యలో భక్తులు ఈ పూజల్లో పాల్గొని శ్రీ సాయినాథుని దర్శించుకుని తరిస్తున్నారు. మందిరం అధ్యక్షుడు మధు సాయి, గౌరవ సలహాదారు పాబోలు రామ సుబ్బయ్య, సాయి భక్త బృందం ఈ వేడుకలను పర్యవేక్షిస్తున్నారు.

# 16న ..ఎన్నెస్కే స్మారక ఉపన్యాసం



నెల్లూరుకు చెందిన ప్రముఖ సాహితీవేత్త, చారిత్రక పరిశోధకుడు, నడిచే విజ్ఞానసర్వస్వంగా పేరొందిన దివంగత నేలనూతల శ్రీ కృష్ణమూర్తి (ఎన్నెస్కే) స్మారక ఉపన్యాస కార్యక్రమం ఈనెల 16వతేదీ సాయంత్రం వర్ధమాన సమాజం ఆధ్వర్యంలో జరుగనుంది. స్థానిక టౌన్‌హాల్ రీడింగ్‌రూమ్‌లో ఆరోజు జరిగే కార్యక్రమంలో విశ్రాంత తెలుగు పండితులు ఆలూరి శిరోమణిశర్మ పాల్గొని ఎన్నెస్కే సాహితీసేవలపై ప్రసంగిస్తారని వర్ధమాన సమాజం కార్యదర్శి ఎం.ప్రభాకరరెడ్డి తెలిపారు. ఎన్నెస్కే అభిమానులు, సాహిత్యాభిమానులు పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# తప్పుడు ప్రచారాలు, నీచ రాజకీయాలు మానుకోండి

## జిల్లాకి ఏం చేశారో చెప్పి ఓట్లడగండి

### - విజయసాయి, నల్లపరెడ్డిలపై మండిపడ్డ వేమిరెడ్డి దంపతులు



'వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి..ఆ పార్టీ ముఖ్య నాయకులకు ప్రజలు త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని'.. నెల్లూరు పార్లమెంటు టీడీపీ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. తమపై వైకాపా వారు చేస్తున్న అసత్య ఆరోపణలను తిప్పికొట్టారు. కోవూరు నియోజకవర్గంలోని నార్త్ రాజుపాళెంలో జరిగిన ఓ కార్యక్రమంలో వారు మాట్లాడారు. వైకాపా నాయకులు విజయసాయిరెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి, నల్లపరెడ్డి రాజేంద్ర తమపై లేనిపోని దుష్ప్రచారం చేస్తున్నారని, అయినా వాటిని ప్రజలు నమ్మే స్థితిలో లేరని ప్రశాంతిరెడ్డి అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ప్రకటించినప్పటి నుంచి వైకాపా నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని, తమపై లేనిపోని ఫేక్ ప్రచారాలు చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి బ్రతుకే ఫేక్ ప్రచారాలపై ఆధారపడి ఉందని, ఆ ఫేక్ నాయకులను ప్రజలు ఇంటికి సాగనంపే రోజులు త్వరలోనే ఉన్నాయని అన్నారు. ఒక మహిళా అభ్యర్థికి ఎమ్మెల్యే సీటు కేటాయిస్తే అది ఓర్చుకోలేక, ఓటమిని అంగీకరించలేక, వైకాపా నాయకులు ఇలా దిగజారుడు రాజకీయాలు చేయడం ఎంత మాత్రం తగదన్నారు. ఢిల్లీ నుంచి ఎంపీ అభ్యర్థిగా ఇక్కడికి వచ్చిన విజయసాయిరెడ్డి జిల్లాకు ఏం చేశారో చెప్పి ప్రజలను ఓట్లు అడగాలన్నారు. ఫేక్ ప్రచారాలు చేస్తూ ఎన్నికల్లో దిగడం సిగ్గుచేటని ఘాటుగా స్పందించారు. మహిళలు, యువకులు అలాంటి ఉన్మాద వ్యక్తులకి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలన్నారు. విజయసాయిరెడ్డి, ప్రసన్న విచక్షణ మరచి మాట్లాడుతున్నారని, ఏం మాట్లాడుతున్నారో వాళ్లకే తెలియడం లేదని విమర్శించారు. తాము నీతి నిజాయితీగా బతికేవాళ్లమని, ప్రజలకు సేవ చేయడానికి మాత్రమే రాజకీయాల్లోకి వచ్చామని చెప్పారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిపై పోటీకి సరైన నాయకుడే లేక వైజాగ్ నుంచి ఇంపోర్ట్ చేసుకున్న విజయసాయిరెడ్డి ఇప్పుడొచ్చి పిచ్చిపిచ్చిగా ప్రెస్‌మీట్‌లు పెట్టి తమపై విమర్శలు చేయడం మంచిది కాదన్నారు. ఈ జిల్లాకు సాయిరెడ్డి ఏం చేశాడో ప్రజలకు వివరించి ఓటు అడగాలని సవాల్ విసిరారు.

#### విజయసాయివి దిగజారుడు రాజకీయాలు :

తాము పార్టీ మారినప్పటి నుంచి తమపై వైకాపా నాయకులు తప్పుడు ఆరోపణలు, దిగజారుడు ప్రచారాలు చేస్తున్నారని, రాజకీయాల్లో ఇంత దిగజారుడుతనం పనికిరాదని విజయసాయిరెడ్డిపై వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ధ్వజమెత్తారు. తాము పార్టీ మారుతున్నట్లుగా దుష్ప్రచారం చేస్తున్నారని, విజయసాయి వయసుకు ఇలాంటి చీప్ రాజకీయాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల్లో ఓటమి భయంతో వైకాపా వాళ్ళు ఒక్కోరోజు ఒక్కోరకం దుష్టప్రచారాలకు దిగుతూ వికృతానందం పొందుతున్నారని, ఎన్నికల కోసం ఇంత దిగజారుడుతనం అవసరం లేదన్నారు. అలాంటి వారికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు.

తొలుత రాజుపాళెంలో పలువురు ముఖ్య నాయకులు వైకాపా నుంచి టీడీపీలో చేరగా, వారికి వేమిరెడ్డి దంపతులు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# మంచి ఆలోచనలతోనే.. గొప్ప ఫలితాలు

## శ్రీసిటీ ప్రగతిని కొనియాడిన స్వామి మిత్రానంద



మంచి ఆలోచనలతోనే గొప్ప ఫలితాలు వస్తాయని స్వామి చిన్మయానంద ప్రముఖ శిష్యులు, చెన్నై చిన్మయ మిషన్ ఆధ్యాత్మిక గురువు స్వామి మిత్రానంద అన్నారు. ఇటీవల ఆయన శ్రీసిటీని సందర్శించి, అక్కడ జరుగుతున్న పారిశ్రామిక అభివృద్ధిని చూసి సంతోషించి ఆ వ్యాఖ్యలు చేశారు. స్వామి మిత్రానంద పదేళ్ల క్రితం తాను ఇక్కడ చేసిన పర్యటనను గుర్తుచేసుకుంటూ, అప్పటికీ ఇప్పటికీ శ్రీసిటీ వేగవంతమైన పురోగతిని, ఆర్థికంగా సామాజికంగా ఆ ప్రాంతంలో వచ్చిన మార్పులను ప్రశంసించారు. విజయ సాధనకు ఆత్మావలోకనం, సంతృప్తి, ఆనందం ప్రధానమైన అంశాలని ఆయన అంటూ, భగవద్గీతను ప్రస్తావిస్తూ, కృతజ్ఞతా హృదయంతో విజయం కోసం తమ ప్రయత్నాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఆలోచనలే చర్యలుగా మారుతాయన్న స్వామిజీ, మంచి ఆలోచనలతో శ్రద్ధగా పనిచేయడం ద్వారా అద్భుత ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. శ్రీసిటీ 'లక్ష్మీ నారాయణ నిలయం'గా స్వామీజీ అభివర్ణించారు. తొలుత స్వామి మిత్రానందకు శ్రీసిటీ వ్యవస్థాపక మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రగతిని ప్రత్యేకతలను వివరించారు. భారీ ఉద్యోగాల కల్పన, విద్య, వైద్య మౌళిక సదుపాయాల పెంపు, శ్రీసిటీ ప్రాంతవాసుల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం పరిశ్రమ వర్గాలతో కలసి శ్రీసిటీ చేస్తున్న ప్రయత్నాలను ఆయన స్వామీజీకి విశదీకరించారు. అనంతరం, స్వామి మిత్రానంద స్థానిక చిన్మయ విద్యాలయలో అదనపు భవన నిర్మాణం కోసం తలపెట్టిన భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీసిటీలో 2011లో ఏర్పాటైన చిన్మయ విద్యాలయలో ప్రస్తుతం వెయ్యిమందికి పైగా విద్యార్థులున్నారని, చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణిస్తుండడం విశేషమని శ్రీసిటీ ప్రతినిధులు స్వామీజీకి తెలిపారు. చిన్మయ మిషన్ ట్రస్టీ ఒ.వి.నంబియార్, విద్యాసంచాలకులు సత్యమూర్తి, కరస్పాండెంట్లు ఉమా కళ్యాణం, గీతామీనన్ పాల్గొన్నారు.


10వ వర్ధంతి



మానవత్వానికి ప్రతిరూపంలా నిలిచారు, దాతృత్వంతో అందరి మనసులు గెలిచారు,
శ్రమించే తత్వానికి ప్రతిబింబం మీరు... మంచిని పంచే వ్యక్తిత్వానికి పెట్టింది మీ పేరు.
మా ఉన్నతికి బాటలువేసి, మా బంగారు భవిష్యత్‌కు మార్గదర్శకులుగా నిలిచిన మా ఇంటి దైవం
కీ॥శే॥ చెరుకుపల్లి పిచ్చిరెడ్డి గారు
అధినేత: సిపిఆర్ కళ్యాణ మండపం, శివప్రియ లాడ్జి
పరమపదించి తేది.18.04.2024 నాటికి పదేళ్ళు గడుస్తాయి.
వారి దివ్యస్మృతికి మా నివాళులు.
భార్య: సుబ్బరత్నమ్మ
కుమారుడు - కోడలు: చెరుకుపల్లి పద్మనారాయణరెడ్డి - సుమతి
మనుమలు: హరీశ్వర్‌రెడ్డి - సుస్మిత, భువనేశ్వర్‌రెడ్డి
మునిమనుమడు : దర్శివిన్
మరియు బంధుమిత్రులు



శ్రద్ధాంజలి



జననం 01.07.1938
మరణం 13.04.2021
పెద్దలు, స్ఫూర్తిప్రదాతలు
కాటంరెడ్డి వేణుగోపాలరెడ్డి గారు
పరమపదించి తే. 13.04.2024ది నాటికి మూడేళ్ళు గడవనున్నాయి.
వారి తృతీయ వర్ధంతి సందర్భంగా ఆ పుణ్యమూర్తిని స్మరించుకుంటూ..
కాటంరెడ్డి హంసవేణి - భార్య
కుమార్తెలు - అల్లుళ్ళు
కందల ప్రశాంతి - కందల బాబా ప్రసాద్‌రెడ్డి
జక్కా లక్ష్మీప్రసన్న - జక్కా శివనారాయణరెడ్డి
యేటూరు ప్రవీణ - యేటూరు వసుధర్‌రెడ్డి
మనుమలు మనుమరాళ్ళు
గిరిధర్‌రెడ్డి, గౌతమి, కళ్యాణ్‌రంగారెడ్డి, స్వాతి, శ్వేత
సందీప్‌రెడ్డి, శ్రేయ
మరియు ఇతర కుటుంబసభ్యులు

# సేవా దీపాలు.. దేవుళ్ళకే ప్రతిరూపాలు

సేవే వారికి ఊపిరి.. దాతృత్వమే వారికి తరగని సిరి. ఒక్క సామాజిక సేవలోనే కాదు, ఆధ్యాత్మిక రంగంలోనూ వేమిరెడ్డి దంపతులు అగ్రగాములుగా వెలుగొందుతున్నారు. ఎక్కడ దీపం వెలగాలన్నా..ఏ దేవాలయం అభివృద్ధికి సాయం కావాలన్నా, ఏ గుళ్లో పెద్దఎత్తున ఉత్సవాలు జరగాలన్నా నేనున్నానంటూ ముందుకు వచ్చి సాయంచేసే మహా దానకర్ణులు నెల్లూరుజిల్లాలో ఉన్నారా అంటే...అది వేమిరెడ్డి దంపతులేనన్న విషయం లోకవిదితమే!.. అందుకే రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల నిర్వాహకులు ఏ అవసరం వచ్చినా నెల్లూరులోని వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి (విపిఆర్)నే తలుచుకుంటుంటారు. లక్షలు, అవసరమనుకుంటే కోట్లాది రూపాయలను కూడా లెక్కచేయకుండా, దేవుడు తనకిచ్చిన దబ్బును ఆ దైవసేవకే సమర్పించుకుంటున్న ఆధ్యాత్మిక సేవాతత్పరులు ఆయన. దాతలకే దాతలు.. నెరదాతలు విపిఆర్ దంపతులు. అంత బృహత్తరమైన స్థాయిలో దాతృత్వం కలిగివుండడమన్నది ఈ కాలంలో అందరికీ సాధ్యం కాదు. పదిమందికీ మేలు చేసే దైవగుణం ఉన్నవారికే ఆ భాగ్యం కలుగుతుంది. అందులోనూ దైవీగుణ సంపన్నులైన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి-ప్రశాంతిరెడ్డి దంపతులు ఎంతటి ధర్మకార్యానికైనా సరే, మేమున్నామంటూ ముందుకు వస్తుంటారు. విపిఆర్ రాజ్యసభ సభ్యుడిగా బిజీగా ఉన్నా, ఆయన ఆలోచనలు.. లక్ష్యాలకు తగ్గట్టుగా ఆయన సతీమణి ఉన్నారు. పతికి తగ్గ సతిని భగవంతుడు ఆయనకు ప్రశాంతిరెడ్డి రూపంలో అందించాడు. ఆయన ఆలోచనలను ఆశయాలను, ఆకాంక్షలను ఆమె కార్యరూపంలో పెట్టి విపిఆర్‌కు ఎంతో గౌరవం తెస్తున్నారు.

విపిఆర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీగా, ప్రభాకర్‌రెడ్డి ప్రతినిధిగా శ్రీమతి ప్రశాంతిరెడ్డి అనునిత్యం ప్రజలకు తమ సేవలను అందిస్తూనే ఉన్నారు. సమాజంలో భక్తిభావం పెంపొందించడం కోసం, లోకకల్యాణం కోసం ఎంతోకాలం నుంచి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆయన సతీమణి ప్రశాంతిరెడ్డి ఇలా ఎన్నో ధార్మిక కార్యక్రమాలను అత్యంత భక్తితో నిర్వహించి దైవసేవలో తరిస్తున్నారు.

## ఆధ్యాత్మిక సేవలో తరిస్తున్న వేమిరెడ్డి దంపతులు





## శ్రీశైల మల్లన్నకు స్వర్ణరథం

ఇటీవలే కర్నూలు జిల్లా శ్రీశైలంలోని భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారికి వేమిరెడ్డి దంపతులు అత్యద్భుతమైన స్వర్ణ రథాన్ని కానుకగా సమర్పించారు. బంగారు కాంతులతో ఆ రథం ఆలయ ప్రాంగణంలో తిరుగుతుంటే... భక్తులు తన్మయులైపోయారు. ఈ రథానికి ఇంకా అనేక స్వర్ణాభరణాలకు వారు కోట్లాదిరూపాయలు వెచ్చించారంటే అతిశయోక్తి కాదు.

అదే విధంగా, చిత్తూరుజిల్లా శ్రీకాళహస్తీశ్వరునికి పలు వాహనాలను తమ వితరణగా బహుకరించారు. వాటికీ లక్షలాదిరూపాయలను ఖర్చు చేశారు. ఇలా వారి ఆధ్యాత్మిక సేవలకు లెక్కేలేదు.







## ధర్మగుణానికి ప్రతీక.. విపిఆర్

ఒక్క నెల్లూరు జిల్లాలోనే కాదు, అది ఏ జిల్లా.. ఏ ప్రాంతం అన్నది విపిఆర్ ఎప్పుడూ చూడలేదు. ఆయనకెప్పుడూ అలాంటి తారతమ్యాలు లేవు. కల్లాకపటం లేని మంచితనం ఆయనకున్న మహోన్నత గుణం. కుళ్ళు కుతంత్రాలు ఆయనకు తెలియవు. సాయం చేయడం, సేవ చేయడం తప్ప ఆయనకు మరొకటి తెలియదు. తన సాయం ఎక్కడ అవసరమనుకుంటే అక్కడల్లా ఆయనుంటారు. ఇప్పుడు కాదు, చిన్నతనం నుంచీ ఆయనకు ఆ ధర్మగుణం అబ్బింది. అటు దానగుణం.. ఇటు ధర్మగుణం కలగలిసిన మానవీయమూర్తి విపిఆర్. అందుకే ఆధ్మాత్మిక సేవారంగంలో విపిఆర్ పేరు.. ఒక్క నెల్లూరుజిల్లాలోనే కాదు, చెన్నై, హైదరాబాద్, తిరుమలతో పాటు అనేక ప్రాంతాల్లో అనునిత్యం మారుమోగుతూనే ఉంటుంది. వారు చేపట్టిన ధార్మిక కార్యక్రమాలు అనంతం. అవి ఓ ప్రవాహంలాగా నిత్యం కొనసాగుతూనే ఉంటాయి. మద్రాసు టి-నగర్‌లోని వెంకటనారాయణరోడ్డులో ఉన్న ఆలయంలో గతంలో జరిగిన అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన ఏనాడు లేదనకుండా కాదనకుండా - లేదనకుండా లక్షలాది రూపాయల సాయాన్ని అందించారు.

కలియుగ ప్రత్యక్ష దైవం ఆ శ్రీవేంకటేశ్వరస్వామి కొలువై ఉన్న తిరుమలలో భారీ భవన సముదాయాన్ని అతిథిగృహంగా నిర్మించి స్వామివారికి కానుకగా సమర్పించారు.

గతంలో శ్రీ చిన్న జీయర్ స్వామి నెల్లూరుసీమకు వచ్చినప్పుడు గానీ, పండుగ రోజులలో దేవాలయాల్లో జరిగే ప్రత్యేక బ్రహ్మోత్సవాలలో కానీ, ప్రతి చోటా విపిఆర్ ఆధ్యాత్మిక సేవల తోడ్పాటు ఉండాల్సిందే. ఆయన ఆధ్వర్యంలో చిత్తూరుజిల్లా కాణిపాకం వినాయకస్వామికి, నెల్లూరు దర్గామిట్టలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి పెద్దఎత్తున మహా కుంభాభిషేకాలు జరిగాయి. నెల్లూరుజిల్లాలోని ప్రసిద్ధమైన జొన్నవాడ కామాక్షమ్మ అమ్మవారి దేవాలయం అదనపు నిర్మాణాలతో కొత్త అందాలను సంతరించుకుంటోంది. అందుకోసం ప్రభాకర్‌రెడ్డి దంపతులు ఎంతగానో సహకారం అందించారు.

### 'ఇస్కాన్'తో అనుబంధం

నెల్లూరు ఇస్కాన్ మందిరం వారితో వేమిరెడ్డికి ఎంతో ఆత్మీయతానుబంధం ఉంది. ప్రతి ఏడాది నెల్లూరులో ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో భారీఎత్తున జరిగే 'జగన్నాథ రథయాత్ర' సందర్భంగా వేలాది మంది భక్తులకు ఆ రోజున అన్నప్రసాదాలను ప్రభాకర్‌రెడ్డే తన సొంతఖర్చుతో ఏర్పాటు చేస్తున్నారు. వేమిరెడ్డి దంపతుల దాతృత్వంతో ఇస్కాన్ ఆలయం ఎంతో అభివృద్ధి చెందడం మనకు తెలి సిందే. నిత్యం నెల్లూరు నగరవాసులంతా చూస్తున్నదే. ఇస్కాన్ కార్యక్రమాలకు అడగకనే భూరి విరాళా లందించే మహాదాతలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు. ఇస్కాన్ వారు ప్రతిఏటా వైభవంగా నిర్వహించే 'శ్రీకృష్ణ జన్మాష్టమి' వేడుకలకు, అంబరాన్నంటే సంబరంగా జరిగే జగన్నాథ రథయాత్రలకు వేమిరెడ్డి దంపతులే మహారాజ పోషకులు. ఆ యాత్రలను తిలకించడానికి తండోపతండాలుగా తరలివచ్చే భక్తాదులకు భోజన వసతి కల్పించేది కూడా వారే. అంతేకాదు, ఇస్కాన్ మందిర ప్రాంగణంలో గోశాల నిర్మించడం ఆ దంపతుల చల్లని చేతిచలువ వల్లనే. ఇలా ఎన్నో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో వేమిరెడ్డి దంపతులు పాల్గొని తమ జీవితాలను ధన్యం చేసుకుంటున్నారు.



## నయనానందకరం... లక్షదీపోత్సవం

నెల్లూరులో కార్తీకమాస పూజల్లో భాగంగా విఆర్‌సి మైదానంలో పెద్దఎత్తున 'లక్షదీపోత్సవం' కార్యక్రమాలను ఏటా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. అనేకమంది స్వామీజీలు ఈ వేడుకల్లో పాల్గొంటుండడం విశేషం. లక్షలాదిమంది భక్తులు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని శివకేశవారాధనలో తరిస్తున్నారంటే... అది వేమిరెడ్డి దంపతుల పుణ్యమే!

## సాయినాథుని పాదుకల దివ్యదర్శనం :

దాదాపు వందేళ్ళ తర్వాత షిరిడీ ఆలయం నుంచి తెచ్చిన షిరిడి సాయి పాదుకలను భక్తుల సందర్శనార్థం మూడు రోజుల పాటు తమ విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఉంచి, వేలాదిమంది బాబా భక్తులు తమకు ప్రాణప్రదమైన సాయినాథుని దివ్యపాదుకలను చూసి తరించేలా ఏర్పాట్లు చేసిన పుణ్యజీవి విపిఆర్. ఇలా.. ఎప్పుడు ఎక్కడ ఏ దైవ కార్యక్రమం జరిగినా నిర్విఘ్నంగా నిర్వహించే దైవగుణం ప్రభాకర్‌రెడ్డిది.



'ధనం మూలం ఇదం జగత్''గా విలసిల్లే నేటి సమాజానికి సరైన దారిచూపే సేవాదీపానికి మరోపేరే.. ఆధ్యాత్మికత. అవినీతి నిద్రమత్తులో అక్రమాల సుడిగుండాల్లో మునిగితేలుతున్న వారిని మేల్కొలిపి వారి మనసుల్లో భక్తిభావం నింపేదే... ఆధ్యాత్మికత. మనిషిలోని పరివర్తనకు మానవ జీవిత సాఫల్యానికి కావాల్సిన మానవత్వం.. చేతనత్వం ఇమిడి ఉన్నది కేవలం ఆధ్యాత్మికతలోనే! ఆ జీవన తత్వాన్ని.. పరమార్థాన్ని గ్రహించిన అపురూపమైన వ్యక్తి, ఆధ్యాత్మిక-సామాజిక సేవాపరాయణులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి. మానవసేవ..మాధవసేవే తన ధ్యేయంగా.. అదే తన జీవితమార్గంగా మలుచుకున్న సేవాతపస్వి..యశస్వి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి. ఆయన శ్రీమతి పతికి తగ్గ సతి.. ఆమే వేమిరెడ్డి ప్రశాంతి. వారిరువురి ధార్మికసేవలతో సింహపురి సీమ పునీతమవుతోంది. అందుకే దానగుణంలో వారికి వారే సాటిగా, సేవారంగంలో మేటిగా వేమిరెడ్డి దంపతులు అందరి అభినందనలు అందుకుంటున్నారు.





తమవద్దకు వచ్చి సాయం అడిగిన వేలాదిమందికి వేమిరెడ్డి దంపతులు సాయం చేశారే తప్ప, తాము ఏనాడూ ఒకరి నుంచి ఏదీ కోరుకోలేదు. ఇప్పుడు కూడా ప్రజాసేవలో మరింతగా రాణించి, అసహాయులకు – అభాగ్యులకు మరింత మేలు చేయాలనే సంకల్పంతోనే వారు రాజకీయరంగంలో ప్రవేశించారు తప్ప తమ స్వలాభం కోసం కాదు. ప్రజలందరికీ మరింత సేవలందించాలనే లక్ష్యంతో రానున్న ఎన్నికల్లో కూడా నిలుస్తున్నారు. అటు మానవసేవకు – ఇటు మాధవ సేవకు వారు నిలువెత్తు ప్రతీకలుగా, దాతృత్వానికే పతాకలుగా, సేవా భావానికే స్ఫూర్తిదీప్తులుగా నిలుస్తున్నారు. ఆధ్యాత్మిక గోపురాలుగా, అత్యున్నత ధార్మిక శిఖరాలుగా వారు వెలుగొందుతున్నారు. ఇంత నిబద్ధతతో, నిజాయితీతో, అన్నిటికంటే మించి నిస్వార్థంతో సమాజ సేవ చేసేవారు నేటి కలికాలంలో బహు అరుదు. అలాంటి మహనీయులను, ప్రజలంటే ప్రాణంగా భావించే ప్రజానాయకులను ఆదరించి ఆశీర్వదించడం కన్నా భాగ్యం మనకేముంటుందీ?...

# ఆధ్యాత్మిక గోపురాలు... ఈ ధార్మిక శిఖరాలు

## మాధవ సేవలో పునీతమవుతున్న పుణ్యదంపతులు





ఒక్క మాటలో చెప్పాలంటే.. వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి నెల్లూరీయులుగా జన్మించడం ఈ సీమ చేసుకొన్న పుణ్యం. అది మనందరి భాగ్యం. ఆయన తన దాతృత్వంతో..వితరణశీలత్వంతో ఎంతో బృహత్తరమైన.. మహత్తరమైన ఆధ్యాత్మిక సేవలను అందిస్తుండడం మనకెంతో గర్వకారణం. సేవ ఆయన నైజం. ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణే ఆయన భావించే విజయం. నిర్మాణాత్మక కార్యక్రమాల వెల్లువతో నెల్లూరుకు గొప్ప విఖ్యాతిని కల్పించడం ఆయన లక్ష్యం. ఆ పుణ్యపురుషుని ఆధ్యాత్మిక స్ఫూర్తితో మనం కూడా మంచిమార్గంలో మెలగడం మన కర్తవ్యం. ఎవరికైనా ఏదైనా చిన్న సాయం చేయాలంటేనే మీనమేషాలు లెక్కించే మనుషులున్న నేటి సమాజంలో, ఎంత డబ్బు ఖర్చయినా సరే, వెనుకాడకుండా సమాజ సేవా కార్యక్రమాలు, ధర్మకార్యాలు చేపడుతుండడం ఒక్క విపిఆర్‌కే చెల్లింది. అలాంటి దైవ కార్యాల్లో కొన్ని మాత్రమే ఇవి.

### ఎన్నో దేవాలయాలకు భూరి వితరణలు

ఎంతోమంది ధనవంతులకు పురిటిగడ్డ నెల్లూరు. అయినా వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిలా దాతృత్వానికి తార్కాణంగా నిలచిన మహనీయమూర్తులు ఎందరున్నారు? అలాంటి నిష్కల్మష.. నిస్వార్థ సామాజిక సేవాపరాయణులెందరుంటారు?.. పువ్వుకు తావి అబ్బినట్లు ఆయన సేవాగుణం-దానగుణంతో దాతృత్వరంగంలోనూ నెల్లూరుసీమ ఎనలేని కీర్తినందుకోవడం ఎంతైనా ఆనందదాయకం!

### రామతీర్థం ఆలయానికి పూర్వవైభవం

ఈ కలియుగంలో శ్రీరామచంద్రుని వంటి దైవత్వం.. ఉన్నత వ్యక్తిత్వం గల మహనీయులు యుగానికొకరు అన్నట్లుగా అరుదుగా ఆవిర్భవిస్తారు. అందుకే రాముని ఆలయం లేని ఊరు మనకు కనిపించదు. సాక్షాత్తూ ఆ దేవుడే రాముడిగా వెలసిన మన నెల్లూరుజిల్లాలోని సముద్రతీర ప్రాంతం రామతీర్థంలో ఎంతో ప్రాచీనకాలం నుంచి ఉన్న రామాలయాన్ని పునర్నిర్మాణం గావించి, ఆ ఆలయానికి పూర్వవైభవాన్ని తెచ్చి, ఆ రామచంద్రుని ఆశీస్సులు మనకందరికీ అందేలా చేసిన పుణ్యజీవులు..వేమిరెడ్డి దంపతులు. నెల్లూరు సమీపంలోని కనుపర్తిపాడులో స్వయంభువుగా వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయం చుట్టూ ప్రహరీ నిర్మించడంతో పాటు, ఆలయ మరమ్మత్తుల కోసం లక్షల్లోనే వ్యయం చేశారు. నెల్లూరులోని పావనపినాకినీ నది (పెన్నానది) ఒడ్డున కిసాన్‌నగర్ ప్రాంతంలో కొలువై ఉన్న శ్రీ భువనేశ్వరి అమ్మవారి దేవాలయం అభివృద్ధికి కూడా వారు తమ వంతు చేయూతనిచ్చారు.

భగవత్ రామానుజాచార్యుల వారి సహస్రాబ్ది సందర్భంగా 2016 జూలై 5న నెల్లూరులో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జియ్యర్ స్వామి వారిచే ఆధ్యాత్మిక సదస్సు నిర్వహించారు. వేమిరెడ్డి దంపతుల నేతృత్వంలోనే ఈ సదస్సు జరగడం విశేషం.

సనాతన ధర్మపరిరక్షణ కోసం 2019లో శోభాయాత్ర చేసిన విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధి కారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారు నెల్లూరుకు విచ్చేసి విపిఆర్ నివాసంలో పెద్దఎత్తున పూజలు చేసి, విపిఆర్ దంపతులను ఆశీర్వదించారు.

తెలుగు-తమిళ ప్రజల ఆరాధ్యదైవం.. సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయాభివృద్ధికి పెద్దమొత్తాల్లో విరాళాలందించారు. అంతేకాకుండా సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయంలో వైభవంగా కుంభాభిషేకాన్ని కూడా తమ సొంత ఖర్చుతో అత్యంత వైభవోపేతంగా నిర్వహించి అమ్మవారి పట్ల తమకున్న భక్తిని చాటుకున్నారు వేమిరెడ్డి దంపతులు. అంతేకాదు, ఆలయంలో అన్నదానానికి లక్షలాది రూపాయలు విరాళాలందించారు.

కందుకూరులో మహాశక్తి దేవత అంకమ్మ దేవాలయానికి ఇటీవలే వేమిరెడ్డి లక్షలాది రూపాయల విరాళం అందించి ఆ దేవాలయం పునర్నిర్మాణానికి తనవంతు సహకారం అందించారు. సముద్రతీర ప్రాంతమైన అల్లూరులో ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహింపబడే ఆ ఊరి గ్రామశక్తి.. చల్లనితల్లి పోలేరమ్మ అమ్మవారి జాతర కోసం ప్రతిఏటా ఆర్థికంగా విపిఆర్ దంపతులు తమ వితరణను సమర్పించుకుంటూనే ఉన్నారు.

అదేవిధంగా రాయలసీమలోని కర్నూలు జిల్లాలో గొప్ప పుణ్యక్షేత్రంగా ఉన్న 'మహానంది' ఆలయంలో అభివృద్ధి కార్యక్రమాలకు లక్షలాది రూపాయలు వితరణగా ఇచ్చిన దాత వేమిరెడ్డి. అడిగిందే తడవుగా ఆయన ఆ ఆలయానికి భూరి విరాళాలందించారు. ఆ మహానందీశ్వరుని కార్యక్రమాలకు ఎలాంటి లోటు లేకుండా చేశారు. తెలంగాణలోని నల్గొండ సమీపంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలోనూ పలు అభివృద్ధి కార్యక్రమాలకు లక్షలాది రూపాయలను విరాళంగా ఇచ్చారు. అలాంటి దైవకార్యాలే ఆయనకు ఎంతో తృప్తి.. అదే వారికి సంతృప్తి!






## నెల్లూరుకు కొండ దిగి వచ్చిన ఏడుకొండల వెంకన్న

కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వరుని కల్యాణమహోత్సవాన్ని కనులారా తిలకించగలగడం ఎన్నో జన్మల పుణ్యం. అదొక గొప్ప అదృష్టం. అలాంటిది నెల్లూరు ప్రజలు కూడా ఆ తిరుమలేశుని కల్యాణ వైభవాన్ని దర్శించే భాగాన్ని కలిగించిన గొప్ప ఆధ్యాత్మికవేత్తలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు. తిరుమల తిరుపతి దేవస్థానాల వారి ఆధ్వర్యంలో దేవస్థానం చరిత్రలోనే తొలిసారిగా శ్రీవారి వైభవోత్సవాలను 2015 ఆగస్టులో నెల్లూరులో నిర్వహించారు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు. స్వామివారి సుప్రభాత సేవ నుండి పవళింపు సేవ దాకా తిరుమల ఆలయంలో అనునిత్యం జరిగే అన్ని కైంకర్యాలను లక్షలాదిమంది భక్తులు వీక్షించే అవకాశాన్ని ఆయన కల్పించారు. ఆ కల్యాణానికి ఆ శ్రీనివాసుడే కొండదిగి వచ్చాడా అన్నంత సంబరం. నెల్లూరంతా ఆ దేవదేవుని కల్యాణానికి కదిలి రావడం గొప్ప విశేషం. ఆ ఏడుకొండల స్వామిని అనునిత్యం సేవిస్తున్న ఆచార్యులు, వేదపండితులను నెల్లూరుకు సాదరంగా ఆహ్వానించి ఆ వైభవోత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో దివ్యంగా జరిపించి, నెల్లూరును మరో తిరుమలగా తీర్చిదిద్దిన ఘనత వేమిరెడ్డి దంపతులదేనంటే అతిశయోక్తి కాదు. ఆ వైభవోత్సవాల్లో భాగంగా శ్రీవారి భక్తులైన వేమిరెడ్డి దంపతులు నిర్వహించిన శ్రీవారి పుష్పయాగం 'న భూతో న భవిష్యతి' అనే విధంగా జరగడం నెల్లూరీయులందరికీ తెలిసిందే. వేలకొద్దీ పూలు.. అనేక రకాల సుగంధభరిత పుష్పాలతో శ్రీ వెంకటపతి చరణారవిందాలను అలంకరించడం, భక్తులంతా అపరిమిత భక్తి భావంతో పులకించిపోవడం.. నెల్లూరు ఆధ్మాత్మిక చరిత్రలోనే ఒక మరపురాని అధ్యాయం. శ్రీ వేంకటనాథుని కల్యాణం తిలకించే భాగ్యాన్ని మనందరికీ ప్రసాదించడం కోసం లక్షలాది రూపాయలను వేమిరెడ్డి దంపతులు వ్యయం చేశారంటే సింహపురి ప్రజల పట్ల వారికున్న ఆత్మీయతకు నిదర్శనం. జిల్లా ప్రజానీకం పట్ల వారి అభిమానానికి కొలమానం లేదనే చెప్పాలి. 2022లో కూడా శ్రీవారి వైభవోత్సవాలు మరోసారి నెల్లూరులో నయనానందకరంగా సాగాయి. తిరుమలేశుని ఆలయంలో జరిగే నిత్య సేవలను నెల్లూరులో కూడా భక్తులు తిలకించే భాగ్యం కల్పించారు విపిఆర్ దంపతులు.

అంతేకాదు, తిరుమలేశుని తత్వాన్ని, మహత్వాన్ని లోకానికి చాటిన తొట్టతొలి వాగ్గేయకారుడు..పదకవితా పితామహుడు.. అద్భుతమైన వేలాది సంకీర్తనా సుమాలతో ఆ దేవదేవుడిని నిరంతరం అర్చించిన మహాభక్తుడు శ్రీమాన్ తాళ్ళపాక అన్నమాచార్యుల వారి విగ్రహావిష్కరణను కూడా నెల్లూరులో ఒక పెద్ద ఆధ్యాత్మిక పండుగలా నిర్వహించిన ఘనత ఒక్క వేమిరెడ్డి దంపతులదే.







## సంజన - రవిజిత్

విద్యావంతుడిగా, విజ్ఞానవేత్తగా జిల్లాలో పాతతరం వారికి చిరపరిచితులు, మైపాడు వాస్తవ్యులు కీ॥శే॥ నారపరెడ్డి కోదండరామిరెడ్డి - శ్రీమతి సులోచనమ్మల మనుమరాలు , దేశంలోనే ప్రఖ్యాత ఇ. ఎన్. టీ వైద్యులు డాక్టర్ నారపరెడ్డి విష్ణుస్వరూప్‌రెడ్డి - డాక్టర్ శాంతిల కుమార్తె **సంజన - రవిజిత్** ( నెల్లూరు వాస్తవ్యులు, హైదరాబాదు నివాసి టంగుటూరు వేణుగోపాలరెడ్డి - సుప్రియల కుమారుడు)ల కళ్యాణం ఏప్రిల్ 4వ తేదీ, రిసెప్షన్ 6వ తేదీ హైదరాబాదులో అత్యంత వైభవోపేతంగా జరిగాయి. వియ్యంకులిద్దరూ ఇటు నెల్లూరులోనూ అటు హైదరాబాదులోని ప్రముఖ కుటుంబాల వారు కావడంతో పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడితో సహా రెండు తెలుగు రాష్ట్రాలకి, నెల్లూరుజిల్లాకి చెందిన అతిరథ మహారథులనేకమంది ఈ రెండు వేడుకలలో పాల్గొని కొత్త జంటని దీవించారు. సంజన - రవిజిత్‌లకి 'లాయర్' శుభ దీవెనలు.

# టిడిపిని వీడే ప్రసక్తే లేదు

## - విపిఆర్ దంపతులు



తాము తెలుగుదేశం పార్టీని వీడుతున్నట్లు ఇటీవల సామాజిక మాధ్యమాలలో అబద్ధపు వార్తలను ట్రోల్ చేస్తున్నారని, కానీ తాము తెలుగుదేశం పార్టీని వదిలివెళ్ళే ప్రసక్తే లేదని వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు స్పష్టం చేశారు. ఈనెల 7న నెల్లూరులోని విపిఆర్ నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తమకు ప్రజల నుంచి వస్తున్న అభిమానాన్ని తట్టుకోలేక.. అవతల పార్టీ నుంచి ఎంతోమంది తమ పార్టీలో చేరుతుండడాన్ని జీర్ణించుకోలేక అలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వాటిని నమ్మవద్దని వారు కోరారు. తమకు టిడిపిలో ఎలాంటి ఇబ్బంది లేదని, అందరితోనూ మంచి సఖ్యత ఉందని, పార్టీలో తమకు గౌరవం ఉందని తెలిపారు. తమ విజయం మీద ఎలాంటి అనుమానం లేదని, ప్రజల నుంచి వస్తున్న స్పందనే అందుకు నిదర్శనమని అన్నారు. వైకాపా నేతల అరాచక, అస్తవ్యస్థ పాలన పట్ల ఎక్కడ చూసినా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోందని, రాష్ట్రం బాగుపడా లంటే.. చంద్రబాబునాయుడు సారథ్యంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని వారు పేర్కొన్నారు. రాష్ట్ర శ్రేయస్సు కోసం తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరూ కష్టపడి పనిచేయాలని పార్టీ శ్రేణులకు వారు దిశానిర్దేశం చేశారు.

# వైసీపీ గూటికి జిల్లా జనసేనాని!

## జగన్ సమక్షంలో పార్టీ మారనున్న మనుక్రాంత్‌రెడ్డి



జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడిగా గత ఆరేళ్లుగా నెల్లూరుజిల్లాలో... ముఖ్యంగా నెల్లూరు రూరల్, నగర నియోజకవర్గాలలో జనసేన జెండా మోసిన చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి వైసీపీలో చేరనున్నారు. గత ఎన్నికలలో మనుక్రాంత్ నెల్లూరు రూరల్ అభ్యర్థిగా జనసేన పార్టీ తరపున పోటీచేసి ఓడిపోయారు. ఆ తరువాత నగర నియోజకవర్గాన్ని వేదిక చేసుకుని పార్టీ పటిష్టతకి కృషి చేశారు. పొత్తులో భాగంగా నగర సీటు తనకి వస్తుందని ఆశించారు. నారాయణని కాదని మనుక్రాంత్‌కి ఇస్తారా అన్న సందేహం కూడా పార్టీ శ్రేణుల్లో వ్యక్తమైంది. ఆ సందేహమే నిజమయ్యింది. టీడీపీ టిక్కెట్టు నారాయణని వరించింది. మను క్రాంత్‌కి నిరాశే మిగిలింది. టీడీపీ నాయకులు ఆయన్ని బుజ్జగించే ప్రయత్నం చేశారు. మీడియా సమావేశం పెట్టి సమస్యలన్నీ సర్దుకున్నాయని ప్రకటించేశారు.

ఉన్నట్టుండి సీన్ మారింది. బుధవారం వైసీపీ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర రెడ్డి, పార్టీ పార్లమెంటు అభ్యర్థి విజయ సాయిరెడ్డి, రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకరరెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు మనుక్రాంత్ ఇంట్లో ప్రత్యక్షమయ్యారు. వైసీపీలోకి రావడానికి ఆయనని ఒప్పించారు. జగన్ సమక్షంలో పార్టీలో చేర్పించుకుంటామని మాటిచ్చారు. భవిష్యత్తులో పార్టీలో ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. తమ ప్రతిపాదనకి మనుక్రాంత్ అంగీకరించారని, త్వరలోనే వైకాపాలో చేరుతారని విజయసాయి మీడియాకి చెప్పేశారు.

### నా కష్టానికి ఇది గుర్తింపు!

సాక్షాత్తూ అధికారపార్టీ బడా నేతలే తన ఇంటికి తరలిరావడంతో మనుక్రాంత్ పొంగిపోయారు. తన ఆరేళ్ళ కష్టాన్ని జనసేనాని గుర్తించకపోయినా, వైసీపీ నేతలు గమనించారని సంతోషపడిపోయారు. వైసీపీలో చేరడానికి సిద్ధపడిపోయారు. నేడో రేపో ఆయన వైసీపీ కండువా కప్పుకుంటారు!

# సామాన్యులకు అసామాన్య వైద్యం

## నెల్లూరులో 'డిఎస్ఆర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి'కి..15న శంకుస్థాపన




ప్రముఖ విద్యాదాత, వైద్యప్రదాత స్వర్గీయ దేవిరెడ్డి శారద చారిటబుల్ ట్రస్ట్ (డిఎస్ఆర్ ట్రస్ట్) వారు నిరుపేదలు, సామాన్యులకు సైతం కార్పొరేట్ వైద్యం అందించాలనే ధ్యేయంతో, అత్యంత అధునాతనమైన రీతిలో ఆసుపత్రి నిర్మాణానికి సంకల్పించారు. ఇప్పటికే అల్లూరు మండలం నార్త్‌మోపూరులోని డిఎస్ఆర్ ట్రస్ట్ ప్రాంగణంలో ఉచిత మెగా వైద్యశిబిరాలు, పేదలకు వైద్యసేవలను ఉచితంగానే అందిస్తూ సమాజసేవలో తరిస్తున్న ఆ ట్రస్ట్‌వారు.. పేదలకు అన్ని సదుపాయాలు ఉండేలా ఒక బృహత్తరమైన ఆసుపత్రిని నిర్మించి అభాగ్యులకు మరింత మెరుగైన వైద్యసేవలందించాలని, 'కామన్ మ్యాన్‌కు కార్పొరేట్ వైద్యం' అందజేయాలనే ధ్యేయంతో ఆసుపత్రి నిర్మాణానికి కంకణం కట్టుకోవడం వారి దాతృత్వానికి..సమాజసేవానిరతికి నిదర్శనం. నెల్లూరులోని సింహపురి వైద్యసేవా సమితి నిర్వహణలో 'దేవిరెడ్డి శారద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్' పేరుతో నిర్మించనున్న ఈ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు శుభముహూర్తం కూడా నిర్ణయించారు. ఈనెల 15వ తేదీ సోమవారం ఉదయం 9.28 నుంచి 11.30 గంటల మధ్య, 10.06 నుంచి 10.10గంటల (పుష్కరకాలం)లోగా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన జరిగేలా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేశారు. డిఎస్ఆర్ ట్రస్ట్ ఛైర్మెన్ దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జాయింట్ మేనేజింగ్ ట్రస్టీ దేవిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సింహపురి వైద్యసేవా సమితి ఛైర్మెన్ పొన్నలూరు సీతారామిరెడ్డిల పర్యవేక్షణలో నెల్లూరు, బీవీనగర్ మినీబైపాస్‌రోడ్డు వద్ద ఉన్న జీవిఆర్‌ఆర్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరిగే ఈ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో దక్షిణమధ్య క్షేత్ర, సహక్షేత్ర సంఘ్‌చాలక్ దూసి రామకృష్ణ, సహక్షేత్ర ప్రచారక్ భరత్‌కుమార్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొంటారని నిర్వాహకులు తెలియజేశారు.

# కోదండరామయ్య బ్రహ్మోత్సవాలు..16 నుంచి

జిల్లాలోని ప్రసిద్ధ రామాలయాల్లో ఒకటైన బుచ్చిరెడ్డిపాళెంలో వెలసివున్న సీతాలక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో ఈనెల 16 నుంచి స్వామివారి 240వ బ్రహ్మోత్సవాలకు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దొడ్ల మురళీకృష్ణారెడ్డి నేతృత్వంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈనెల 26వ తేది వరకు జరిగే ఈ బ్రహ్మోత్సవాల్లో ఈనెల 17న శ్రీరామనవమిని పురస్కరించుకుని మరింత వైభవంగా కోదండరామయ్యకు పూజలు-సేవలు జరుగనున్నాయి. ప్రధానంగా 21వ తేది రాత్రి గరుడసేవ, 22న కల్యాణోత్సవం, 23న రథోత్సవం, తెప్పోత్సవాలకు భక్తులు వేలసంఖ్యలో వస్తారు కనుక, అందుకు తగ్గట్టుగా సౌకర్యాలు కల్పిస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శాస్త్రీయ నృత్యాలు, సినీపాటల కచ్చేరీలు, నాదస్వర కచ్చేరీలు, కోలాటాలు, జబర్దస్ టీమ్ క్యామెడీషో వగైరాలు అలరించనున్నాయి.

# జగన్ రాకతో..వైకాపాలో వెల్లువెత్తిన ఉత్సాహం

- నెల్లూరు, కావలి ప్రాంతాల్లో బస్సుయాత్రకు పెద్దఎత్తున తరలివచ్చిన జనం
- ధర్మాన్ని గెలిపించేందుకు..సిద్ధంగా ఉండాలన్న యువనేత





సార్వత్రిక ఎన్నికల ప్రచారం నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేసిన బస్సుయాత్ర జిల్లాలో వైకాపాకు కొత్త ఉత్సాహాన్నిచ్చింది. తొలుత ఆయన నెల్లూరు రూరల్ మండలం చింతారెడ్డి పాళెంలో బసచేసి, ఈనెల6న పెద్ద ఊరేగింపుగా కావలికి బస్సుయాత్రలో చేరుకోవడంతో కావలి పట్టణమంతా కోలాహలంగా మారింది. చింతారెడ్డిపాళెం, కోవూరు క్రాస్‌రోడ్డు, రాజుపాళెం, సున్నపు బట్టిల మీదుగా యాత్ర ఉలవపాళ్ళ, ముంగమూరు, ఆ తర్వాత కావలికి చేరుకుంది. ప్రతిచోటా జగన్‌ను చూసేందుకు పెద్దసంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. విద్యార్థులు, యువత ఎంతో అభిమానంగా ముందుకు వచ్చి జగన్‌తో సెల్ఫీలు దిగారు. మహిళలు, వృద్ధులు జగన్‌కు అభివాదాలు చేస్తూ కనిపించారు. అభిమానులు పూలవాన కురిపించారు. ఎండ తీవ్రంగా ఉన్నా లెక్కచేయకుండా జగన్ కోసం జనం వేచి ఉండి, జగన్ రాకతో పెద్దఎత్తున జైకొడుతూ బస్సుయాత్రలో పాల్గొన్నారు. నెల్లూరు పార్లమెంట్ వైకాపా అభ్యర్థి విజయసాయిరెడ్డి, రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు నగర అభ్యర్థి ఖలీల్ అహ్మద్, కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, కావలి అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తదితర నాయకులంతా జగన్‌ను ఆయాప్రాంతాల్లో ఘనంగా పూలమాలలు, గజమాలలతో ఘనంగా స్వాగతించారు. బస్సుయాత్రకు పెద్దసంఖ్యలో జనం తరలిరావడంతో జాతీయ రహదారి దాదాపు 3 కిలోమీటర్ల దూరం వాహనాలు నిలిచిపోయాయి. వేలాదిమంది ప్రజలు జగన్‌ను దగ్గరగా చూడాలని పోటీలు పడ్డారు. దాంతో జనాన్ని నిలువరించడం నాయకులకు కష్టమైపోయింది. కావలి వద్దకు రాగానే, రాజీనామాలు చేసిన వలంటీర్లను ఆప్యాయంగా పలకరించి వారిలో భరోసా కల్పించారు. మరోసారి మన ప్రభుత్వమే రానుందని, తొలి సంతకం మీ ఫైలుపైనే ఉంటుందని వారికి హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో ప్రజలకు మంచిచేసిన వైకాపాను గెలిపించాలని, ధర్మాన్ని గెలిపించేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని సీఎం ఈ సందర్భంగా ప్రజలకు, కార్యకర్తలు-నాయకులకు విజ్ఞప్తి చేశారు.







### ఆదాల ఆధ్వర్యంలో..

# సీఎం జగన్‌కు ఘన స్వాగతం

## చింతారెడ్డిపాళెంకు వేలాదిగా తరలివచ్చిన జనం

సాధారణ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న బస్సుయాత్రలో భాగంగా ఈనెల 6న నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని చింతారెడ్డి పాలెం క్రాస్ నుండి బస్సుయాత్ర ప్రారంభమైంది. దీంతో, నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఈ బస్సుయాత్రకు ప్రజలు పెద్దఎత్తున మద్దతు తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజక వర్గం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి నాయకత్వంలో వేలాది మంది ప్రజలు, కార్యకర్తలు, నాయకులు, వైకాపా అభిమానులు చింతారెడ్డిపాళెం వద్దకు చేరుకుని ముఖ్యమంత్రి జగన్‌కు ఘన స్వాగతం పలికారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా సీఎం జగన్‌ను చూసేందుకు రాజకీయాలకు అతీతంగా వేలాదిగా ప్రజలు అక్కడికి వచ్చారు. ముఖ్యమంత్రి బస్సు నుండి బయటకు వచ్చి చిరునవ్వుతో ప్రజలకు అభివాదం చేస్తూ, ప్రజలతో కరచలనం చేస్తూ సెల్ఫీలు దిగారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను సావధానంగా విన్నారు. త్వరలోనే ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతానని ప్రజలకు సీఎం హామీ ఇచ్చారు.




## సోదర సమానుడు.. రామ్‌కుమార్‌ను గెలిపించండి

నెల్లూరుజిల్లా కంటే ముందు తిరుపతి జిల్లాలో జరిగిన 'మేమంతా సిద్ధం' సభలో రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మెన్, తిరుపతి జిల్లా వైకాపా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి తనకు సోదర సమానుడని ప్రజలకు పరిచయం చేస్తూ, రామ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్ జగన్ పిలుపునిచ్చారు.

# కార్మికులకు అన్నివిధాల అండగా ఉంటా

- నెల్లూరు రూరల్ వైకాపా అభ్యర్థి ఆదాల



నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని సెంట్రింగ్ కార్మికులకు అన్ని విధాలా తాను అండగా ఉంటానని, వారి ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని నెల్లూరు రూరల్ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి చెప్పారు. నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని డివిఎస్ఆర్ గెస్ట్ హౌస్‌లో వైకాపా సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి(మలిరెడ్డి బ్రదర్స్) ఆధ్వర్యంలో ఈనెల 7న జరిగిన సెంట్రింగ్ కార్మికుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదాల మాట్లాడుతూ, పేదరికం నిర్మూలన అయితేనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆ దిశగా నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైకాపా ప్రభుత్వం పేదప్రజలకు ఆర్థిక, విద్య, వైద్య రంగాల్లో అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చి అన్ని విధాల తోడ్పాటును అందిస్తోందని అన్నారు. గడిచిన రెండేళ్ల నుంచి పేద ప్రజల అభివృద్ధికి ఎటువంటి మేలు చేసే కార్యక్రమాలు చేయని, చేయలేని ప్రతిపక్ష పార్టీలు ముఖ్యమంత్రి జగన్ అంతా పేదలకు దోచిపెడుతున్నారని చేస్తున్న ఆరోపణలలో వాస్తవం లేదని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు పేరు చెబితే గుర్తుకు వచ్చే పథకం ఒకటైన ఉందా అని ఆయన ప్రశ్నించారు. తాను ఏ ప్రాంతంలో ఎమ్మెల్యేగా ఉన్నా ఆ ప్రాంతాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని పనిచేయడం జరిగిందని, తన 25 సంవత్సరాల రాజకీయ చరిత్రలో ఏనాడూ వివాదాలు, గొడవలు, తగువుల జోలికి వెళ్లిన సందర్భాలు లేవని, వివాదరహితుడుగా అన్ని వర్గాల వారితో స్నేహపూర్వకంగా ఉంటున్నానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం రూరల్ నియోజకవర్గంలోని 200 సెంట్రింగ్ కార్మికుల కుటుంబాలు మలిరెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో ఆదాల సమక్షంలో వైకాపాలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆయన ఆహ్వానించారు. భవిష్యత్తులో ఆ కార్మికులందరికీ తాను అన్ని విధాల అండగా ఉండి ఆదుకుంటానని తెలియజేస్తున్నానని చెప్పారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న తనకు, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న విజయసాయిరెడ్డికి ప్రజలు సంపూర్ణ మద్దతు ఇచ్చి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




# టీడీపీ వాళ్ళే పింఛన్లు ఆపించారు


## నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి విమర్శ

తెలుగుదేశం పార్టీవాళ్ళే పింఛన్లు ఆపించారని, వారి గోష్టంతా చంద్రబాబుకు తగులుతుందని వెంకటగిరి వైకపా అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఇటీవల ఆయన వెంకటగిరిలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందించేందుకు వలంటీర్లు ఎంతో సేవచేశారన్నారు. వలంటీర్ల వ్యవస్థ పట్ల టీడీపీ ఆరోపణలు దారుణమన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న బస్సుయాత్ర విజయవంతంగా సాగుతోందని, ప్రజలు వెల్లువలా తరలివచ్చి యాత్రను విజయవంతం చేస్తున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. జగన్‌మోహన్‌రెడ్డికి దారి పొడవునా జనం నీరాజనాలు పలుకుతున్నారని అంటూ, ప్రజలకు ఇప్పుడు సంక్షేమపథకాలను ఇస్తున్న వారిని నమ్ముతారా, తాము గెలిచి అధికారంలోకి వస్తే ఇస్తాం అనేవారిని నమ్ముతారా?..అని ఆయన ప్రశ్నించారు. టిడిపి హయాంలో మేనిఫెస్టోను అసలు పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. వైకాపా పాలనలో ప్రజలకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో 99 శాతం పూర్తిచేయడం ఒక రికార్డు అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు మంచి చేసేవారిని గుర్తించి, వైకాపా అభ్యర్థులకు విజయం చేకూర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కళ్యాణ వైభవం...!




నెల్లూరు వాస్తవ్యులు డొంకల చెంచు నరసింహారావు - జ్యోతిల కుమార్తె
**డా॥ చందన - డా॥ జయంత్**
(రామినేని బాబునాయుడు - వాణిల కుమారుడు)ల పెళ్లి మార్చి 24న చెన్నైలో జరిగింది.
నవ వధూవరులకు 'లాయర్' శుభాభినందనలు.




నెల్లూరు వాస్తవ్యులు, బెంగళూరు నివాసి పోతుగుంట వెంకటేశ్వర్లు - విజయల కుమారుడు
**గౌతమ్ - శ్రీ అంకిత** (యలమంచిలి వెంకటరమణ - సునందల కుమార్తె)ల వివాహం
మార్చి 24వ తేదీ బెంగళూరులో జరిగింది. కొత్త జంటకి 'లాయర్' శుభాభినందనలు.




కోవూరు వాస్తవ్యులు సన్నపురెడ్డి రవిప్రసాద్‌రెడ్డి - కవితల కుమారుడు
**వెంకట్ సిరిల్‌రెడ్డి - పూజితరెడ్డి** (పెనుబోలు భాస్కర్‌రెడ్డి - సుచరితల కుమార్తె)ల పరిణయం
ఏప్రిల్ 4వ తేదీ నెల్లూరులో జరిగింది. వధూవరులకు 'లాయర్' శుభాశీస్సులు.




గూడూరులోని హోటల్ మోతి మహల్ అధినేత కంచర్ల నవి వినోద్ చౌదరి - మమతల కుమారుడు
**ఉజ్వల్ - షణ్వీక** (నల్లూరి వెంకట సుబ్బారావు - వాణిశ్రీల కుమార్తె)ల
కళ్యాణం ఏప్రిల్ 4వ తేదీ ఒంగోలులో జరిగింది. నూతన దంపతులకు 'లాయర్' శుభాకాంక్షలు.



'మేమంతా సిద్ధం' పర్యటనలో భాగంగా ఏప్రిల్ 4, 5 తారీఖులలో నెల్లూరులో బస చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి సింహపురీయుల పక్షాన సింహం ప్రతిమని బహుకరిస్తున్న ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్, ఆయన సతీమణి, తిరుమల తిరుపతి దేవస్థానాల వైద్యఆరోగ్య శాఖ సలహాదారు డాక్టర్ స్వేత

## తిరుపతి జిల్లా గూడూరు డివిజన్

# కటాలమ్మ దీవెనలందుకున్న మేరిగ



ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గూడూరు నియోజకవర్గ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ గూడూరు మండలం చెన్నూరులోని కటాలమ్మ దేవాలయాన్ని దర్శించి అమ్మవారి దీవెనలందుకున్నారు. అనంతరం గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ మండల అధ్యక్షులు, వైసీపీ నాయకులు చేవూరు విజయమోహన్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమితోనే అభివృద్ధి



రాబోయే ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించేవని, ఎన్డీఏ కూటమి గెలిస్తే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంతో పాటు అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవిస్తారని కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వెలగపల్లి వరప్రసాదరావు, పాశం సునీల్‌కుమార్‌లు తెలిపారు. గూడూరు పట్టణ సమీపంలో గోగినేనిపురం వద్ద ఓ కళ్యాణ మండపంలో ఈ నెల 8న తెలుగుదేశం, బీజేపీ, జనసేన నాయకులు ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా కష్టపడి పనిచేసి ఉమ్మడి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో శీలం కిరణ్‌కుమార్, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, చంద్రప్ప, సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, తీగల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ముత్యాలమ్మకు విశేష పూజలు



చిల్లకూరు మండలం తూర్పుకనుపూరులో వెలిసిన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో ఈ నెల 7న విశేష పూజలు జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనం కోసం తరలివచ్చి ఆలయ ప్రాంగణంలో పొంగళ్ళు పెట్టి నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ఈవో నవీన్, సురేంద్రలు పర్యవేక్షించారు.

# ముస్లిం వెల్ఫేర్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో రంజాన్ కిట్లు



ముస్లిం వెల్ఫేర్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని ఈ నెల 7వ తేదీన గూడూరు షాదీమంజిల్‌లో పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 170 కుటుంబాలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. నెట్‌వర్క్ పూర్వ అధ్యక్షులు కాలేషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నెట్‌వర్క్ గౌరవాధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్, సలహాదారు అబ్దుల్ రహీం, సభ్యులు షేక్ అన్వర్ బాషా, మహబూబ్ బాషా, రిటైర్డ్ టీచర్ రఫీ తదితరులు పాల్గొని పేదలకు రంజాన్ కిట్లు అందించి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మహబూబ్ బాషా దువాతో కార్యక్రమం ప్రారంభించారు.

అభిప్రాయం

# నెల్లూరులో కవులు లేరని ఒకరు.. కవిత్వం లేదని మరొకరు..!

*'నెల్లూరులో కవులున్నారు కాని కవిత్వం లేదు'* అని ఆరోపించారు లతీఫ్ కుట్టి మహాశయులు... ఓ ప్రముఖ సాహితీ సమావేశంలో! ఇది నెల్లూరు కవుల్ని కించపరచిన దారుణమైన అభియోగం. చలం, శ్రీశ్రీ కవిత్వానికి పీఠిక రాస్తూ కవిత్వాన్ని కొలిచే కొలమానం తనవద్ద లేదని ఘంటాపథంగా చెప్పడం మనం దరికీ తెల్సిన విషయమే కదా! బహుశా లతీఫ్ దగ్గర కవిత్వాన్ని తూచే రాళ్ళున్నాయేమో మనకు తెలియదు. ఆయన మాటల్ని బట్టి చూస్తే కవిత్వాన్ని కొలవ గలిగే అపార శక్తిసామర్థ్యాలు ఆయనకు స్పష్టంగా తోస్తున్నది. ఆ నేపథ్యంలోనే ఈ మాటను వేదికపైన బహిరంగంగా ప్రకటించారన్పిస్తుంది. అదే వేదికపై శ్రీశ్రీ కవిత్వాన్ని ఉటంకించిన లతీఫ్‌కు 'వాక్యం రసాత్మకం కావ్యం' అని తెలియదని ఎలా అనుకోగలం. నెల్లూరు కవులు ఒక్క వాక్యం కూడా రాయలేని అర్భకులా లతీఫ్‌జీ!

నెల్లూరు కవుల్ని అవహేళన చేసినా ఎంతో సంయమనంతో కూర్చొన్నారే తప్ప పల్లెత్తు మాట అనని సంస్కారం వారిది. పంటి బిగువున బాధను అదిమిపెట్టి (నాతో సహా) సభామర్యాదను. సభా నాయకులు మాడభూషి వారి గౌరవాన్ని కాపాడిన ఔన్నత్యం నెల్లూరు కవులది.

నెల్లూర్లో కవిత్వం రాసే వారెవ్వరూ లేరని ఒకప్రక్క చెప్తూనే... మరో ప్రక్క తన మాటను తానే విభేదిస్తూ కవి ఈతకోట సుబ్బారావును నగదు పురస్కారంతో ఆయన అభినందించడాన్ని ఏమను కోవాలి?

ఎప్పటి నుంచి నెల్లూరు కవుల్లో కవిత్వం లోపించి ఉందో సవివరంగా చెప్తే, వివరించడానికి మరింత ఆస్కారం ఉండేదికదా! అలా లేకపోవడంతో నాకు తోచిన విషయాలు వారి దృష్టికి తెస్తున్నాను.

## నాటి తరంలో ఎందరో మహనీయులు

మహాభారతాన్ని ఆంధ్రీకరించిన మహాకవి తిక్కన దగ్గర నుండి నేటి ఆధునిక కాలంలో నెల్లూరీయుడైన గుంటూరు శేషేంద్ర శర్మ నోబెల్ ప్రైజ్‌కు నామినేట్ చేయబడిన గౌరవం మనది! పఠాభి ఆధునిక కవిత్వానికి చేసిన సేవలు అపారమే కదా! మహనీయులు డా॥ బెజవాడ గోపాలరెడ్డి, దువ్వూరు రామిరెడ్డి, మరుపూరు కోదండరామిరెడ్డి, దీపాల పిచ్చయ్యశాస్త్రి, ప్రముఖ సినీ కవులు, మనసుకవి ఆచార్య ఆత్రేయ, వెన్నెలకంటి రాజేశ్వరప్రసాద్, కేరళ ఆశాన్ అవార్డు గ్రహీత.. 'నది' కావ్య రచయిత మోనా తదితరుల కవితా వసంతహేలతో పరవశించిన సీమ ఇది.

## నేటి తరంలోనూ ప్రసిద్ధకవులెందరో...

ఇప్పటితరంలో డా॥ సుంకర గోపాల్ తెలుగురాష్ట్రాల్లో విజృంభించి నెల్లూరు కీర్తి కిరీటంగా భాసిల్లుతున్నారు. ఆయన రాసిన 'మా నాయన పాట'ను ఎన్నో అవార్డులు ముంచెత్తాయి. ఆయనతో పాటు ప్రసిద్ధ మార్మిక కవి, ఎన్నో పురస్కారాలు సాధించిన ఏటూరి నాగేంద్రరావు, 'వాన' దీర్ఘకవితతో ప్రఖ్యాతిగడించిన మద్దూరు శ్రీనివాసులు, బాల సాహిత్యంలో, చారిత్రక పరిశోధకుడిగా కూడా రాష్ట్రవ్యాప్తి ఖ్యాతి గాంచిన డా॥ గంగిశెట్టి శివకుమార్, కవిగా.. విశ్లేషకుడిగా.. విమర్శకుడిగా.. ప్రసిద్ధిచెందిన డా॥ పెళ్ళూరు సునీల్, ఆధ్యాత్మిక కవి బొగ్గరపు రాధాకృష్ణమూర్తి లాంటి లబ్ధప్రతిష్ఠులైన కవులు ఎందరో మన నెల్లూరు సీమలో ఉన్నారని మీకు తెలియదని మేమనుకోలేం..!

నెల్లూరు జిల్లా రచయితల సంఘానికి జవం జీవం తానై డా॥ పాతూరి అన్నపూర్ణ సాహితీ సమావేశాలు, కవిసమ్మేళనాలు నేటికీ అద్వితీయంగా నిర్వహిస్తూనే ఉన్నారు. మోపూరు పెంచలనరసింహం, అవ్వారు శ్రీధరబాబు వంటి కవులు, రచయితలు పెన్నా రచయితల సంఘ కార్యకలాపాల్లో నిత్యం మునిగి తేలుతుంటారు. ప్రముఖ నవలా రచయిత్రి డాక్టర్ పెళ్ళకూరు జయప్రద, జమున అవార్డుల ప్రదానోత్సవాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ అనేకమంది కవులను, నవలాకారులను ప్రోత్సహిస్తూనే ఉన్నారు. పద్య కళాపరిషత్ స్థాపించి మెట్టు రామచంద్ర ప్రసాద్ నిర్విరామంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రాచీన సాహితీ పోషకులుగా తనవంతు పాత్ర నిర్వహిస్తూనే ఉన్నారు. ఇలా ఎంతోమంది నెల్లూరు కవులు కవిత్వానికి ఆది నుంచి పెద్దపీట వేస్తూనే ఉన్నారు. కవిత్వాన్ని పుస్తకాలుగా ప్రచురించడం ఎంతో వ్యయభరితమైనప్పటికీ మన కవులు కవితా సంకలనాలను ముద్రిస్తూనే ఉన్నారు. నెల్లూరుసీమలో ఇంత కవితా సేద్యం జరుగుతున్నా, నెల్లూరులో కవులు లేరనడం, కవిత్వమే కనిపించ లేదనడం భావ్యమా? మీరే ఆలోచించండి.

అంతే కాదు, శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు విచ్చేసిన కవుల మధ్యన గంభీరంగా గౌరవభంగంగా మాట్లాడడం మీకు తగునా లతీఫ్‌జీ! మీ ఉపన్యాసం స్ఫూర్తివంతంగా సాగుతున్నదనుకున్న మాకు కొండంత నిరాశను మిగిల్చింది. నిర్హేతుకమైన విమర్శతో మాట్లాడ్డం సరికాదని, భావ్యం కాదని మా విన్నపం.

మరోవ్యక్తి ఈ మధ్యన నెల్లూర్లో కవులెవరున్నారని విమర్శలు సాగించడం సాహితీ రంగంలో ఉన్నవారందరి దృష్టికి వస్తూనే ఉంది. ఆయనేపాటి కవో సాహితీలోకానికి బాగా తెలుసు! ఎవరైనా సరే... నిజాన్ని నిర్భయంగా మాట్లాడాలి. కళ్ళు తెరిచి సద్విమర్శలు చేయండి స్వీకరిస్తాం. మా కవిత్వాలను మెరుగు పరచుకుంటాం. కొన్ని కొన్ని ఇలాంటి అసంబద్ధ వ్యాఖ్యల్ని మీ విజ్ఞతకే వదలి వేస్తున్నామని మనవి చేస్తున్నాం...



**చిన్ని నారాయణరావు**
అధ్యక్షులు
చిన్ని నారాయణరావు సాహితీ ఫౌండేషన్



# జానకిరామ.. రామాయణం 8

- ఊటుకూరు జానకి రామారావు

**రా**ముడు ధనుస్సు మధ్యభాగం పట్టుకొని దిక్కులు ప్రతిధ్వనించేటట్లుగా ఒక్కసారి నారి సారించి వదిలిపెట్టాడు.

ఆ ధనుష్టంకారానికి నలుదెసలలో కలకలం చెలరేగింది. సకల ప్రాణికోటి ఒళ్ళు జలదరించిపోయింది!

ఆ ధ్వని తాటకకు సవాలు విసురుతున్నట్లుగా ఉంది. ఎక్కడో ఒకమూల పడుకున్న ఆ రాక్షసి ఏమీ ఆలోచించక తటాలున లేచి శబ్దము వచ్చిన దిక్కుగా పరుగెట్టింది!.

కొండంత ఆకారం, వికృతమైన దేహం! అది కంటపడగానే ఎంతటి వారి గుండె అయినా ఆగిపోవలసిందే!

రాముడు క్షణకాలం ఆలోచించాడు! ఆడుది ఇది, దీనిని చంపటమెందుకు? ముక్కు, చెవులు కోసి బెదరగొట్టి దూరంపంపితే సరిపోతుంది అనుకున్నాడు!.

రాముడిలా ఆలోచిస్తుండగా అది దుమ్మురేపుకుంటూ మహావేగంగా పెద్ద పెద్ద బండరాళ్లను విసురుతూ మహోద్రేకంతో మీదమీదకు రాసాగింది!.

ఆ రాక్షసి కురిపించే శిలా వర్షాన్ని తన బాణవర్షముచేత ఆపివేసి మొదట దాని చేతులు నరికి వేశాడు, ఆ రాక్షసి పట్టరాని బాధతో గర్జిస్తుంటే లక్ష్మణుడు దాని ముక్కు చెవులు కోసిపారేశాడు!.

ఆ రాక్షసి తనకు కావలసిన రూపం దరించగల శక్తిగలది! అది పెక్కురూపాలు ధరించి అన్నదమ్ములను చీకాకు పరచ ప్రయత్నించింది!.

ఇది స్త్రీ అని ఉపేక్షిస్తున్నాడు రాముడు! అది గమనించిన మహర్షి, రామా! సంధ్యా సమయం రాబోతున్నది, అంతకు ముందే దీనిని సంహరించు. లేని పక్షమున రాక్షసులను సంధ్యాసమయంలో ఎదుర్కొని జయించడం కష్టసాధ్యమైన పని! అని పలికాడు.

రాముడు మొదట దాని మాయ ఛేదించి ఒక పదునైన బాణంతో దాని వక్షస్థలం మీద గురి చూసి కొట్టగా అది పెద్దకొండలాగ నేలకూలింది!

అప్పుడు ఇంద్రాది దేవతలంతా బాగుబాగు అనిమెచ్చుకొని పూలవాన కురిపించారు.

ఇంద్రుడు మహర్షితో నీ వద్దగల దివ్యాస్త్రములన్నింటినీ రామునకు ఉపదేశింపుము! అని పలికి మహర్షికి నమస్కరించి వెడలిపోయినాడు.

ఆ రాత్రికి అత్యంత ప్రశాంతమయిన ఆ అడవిలోనే వారు విశ్రమించారు. తాటక నుండి విముక్తమైన ఆ వనము కుబేరుడి చైత్రరథంలాగా ప్రకాశించిందట!

తెలవారగానే శుభదర్శనుడైన రామునకు తనకు తెలిసిన అన్ని దివ్యాస్త్రాలు ఉపదేశించారు మహర్షి.

విశ్వామిత్రుడు కోపాన్ని జయించినవాడు అని మనకు తెలుసు.

సకల ప్రాణిసంఘాల మీద ఆయన దయ అపారం!

ఆయన ఏదో యాగం ఆరు రోజులు చేస్తున్నాడు!

ఆ యాగాన్ని, ఆయన ముందు కుర్రకుంకలైన వారు విఘ్నం చేయ ప్రయత్నిస్తున్నారు!

మంత్రించిన దర్భచాలు ఆయనకు! యాగ సంరక్షణ చేయటానికి, అంత సమర్థుడు ఆయన!

అన్ని కోరికలు జయించిన ఆయనకు ఒక కోరిక కలిగింది!

అది రామరసామృతపానం చేయాలని!

మరి దశరథుడి దగ్గరకువెళ్లి నీ కొడుకుతో కబుర్లు చెప్పుకోవాలి, వానినే చూస్తూ కూర్చోవాలి కొన్ని రోజులు, అని చెపితే పంపుతాడా!

పంపడుగాక పంపడు!. కాబట్టి యాగమనే నెపంకావాలి!

అదీగాక రాముడు ఎందుకు పుట్టాడో ఆయనకు తెలుసు.

రామునికి దివ్యాస్త్ర సంపద అమరాలి! అందుకు ఊరకే ఇచ్చేస్తే ఏం ప్రయోజనం! ఆతడేదో ఘనకార్యం చేయాలి. అందుకు తాను సంతోషించి ఇస్తున్నట్లుగా ఇవ్వాలి!

అందుకే తాటకను సంహరింపజేసి సకలదివ్యాస్త్ర సంపద ఆయన వశం చేశాడు.

ఇంత ఉంది ఇందులో!!

పిబరే రామ రసమ్!

అస్త్రప్రయోగము తెలియటం ఎంత ముఖ్యమో, ఉపసంహారము తెలియటం అంతే ముఖ్యం! ప్రయోగ, ఉపసంహారాలు రెంటినీ ముని వద్ద నుండి ఉపదేశం పొందాడు రామచంద్రుడు!

ఆయనతో పాటు లక్ష్మణుడు కూడా ఉపదేశం పొందాడు.

అలా మునితో నడుస్తూ నడుస్తూ ప్రయాణం సాగించారు!

వారికి అత్యంత మనోహరంగా, ప్రశాంతంగా, దేదీప్యమానంగా వెలుగొందుతూ ఉన్న ఒక ఆశ్రమము కనపడ్డది. అది చూడగానే రాముడు మునితో ఇన్ని కాంతులు వెదజల్లుతూ ప్రకాశమానంగా ఉన్న ఈ ప్రాంతం ఇలా ఉండటానికి కారణమేమిటి? అని ప్రశ్నించాడు!.

మహర్షి అందుకు ప్రతిగా, రామా! ఇది పూర్వం విష్ణువు వామనావతారంలో నివసించిన పుణ్యభూమి, ప్రస్తుతం నేను ఉంటున్నాను, దీని పేరు సిద్ధాశ్రమం.

ఆశ్రమంలో ప్రవేశించగనే అచట నివాసముండే మునులందరూ మహర్షికి ఎదురేగి స్వాగతం పలికారు.

రాముడు మహర్షితో స్వామీ మీరు యాగ దీక్షాస్వీకారం గావించండి మేము రక్షణ బాధ్యతలు ఈ క్షణం నుండే స్వీకరిస్తున్నాం అని పలికి మహర్షి యాగశాల చుట్టూ తిరుగుతూ వేయికళ్ళతో కాపలా కాస్తున్నారు!

యాగం ఆరురోజులు కొనసాగుతుంది! అయిదురోజులు ఏవిధమైన విఘ్నం లేకుండా గడచిపోయింది!

ఆరవ రోజు అన్నదమ్ములిద్దరూ ఏమాత్రం అజాగ్రత్త లేకుండా కళ్ళలో వత్తులేసుకొని కాపలా కాస్తున్నారు. తమ్ముడిని రాముడు హెచ్చరించాడు ఇంకా జాగ్రత్తగా ఉండమని!



ఇంతలో అందరూ చూస్తూ ఉండగనే ఒక్కసారిగా యజ్ఞకుండంలో నుండి భగ్గుమని అగ్నిజ్వాలలు పైకి లేచినవి! ఆ విధంగా జ్వలించటం రాబోయే ప్రమాదాన్ని సూచిస్తున్నది!

యజ్ఞం సాగుతున్నది మంత్రపూర్వకంగా, శాస్త్రానుసారంగా యజ్ఞ నిర్వహణ గావిస్తున్నారు విశ్వామిత్రునితో కూడిన ఋత్విక్కులు. ఇంతలో.. ఆకాశం బ్రద్దలయినంత చప్పుడు!

ఒక్కసారిగా ఆకాశమంతా నల్లని మేఘాలావరించినట్లుగా మిడతల దండులాగా రాక్షస సైన్యం యాగశాల పైనున్న ఆకాశాన్ని కప్పివేసింది! చిమ్మచీకట్లు కమ్మినట్లున్నది!

పెద్దపెద్ద కడవలు పట్టుకొని మారీచ, సుబాహులు యజ్ఞకుండంలోకి రక్తధారలు కురిపిస్తున్నారు రక్తంతో ఆ వేదిక నిండిపోయింది!

***మారీచసుబాహులు నానారాత్రించరులతోడ నభమున మాయా నీరదములుపన్ని యసృగ్ధారలు వేదిపయి గురిసి గర్జనలెసగన్***

(భాస్కర రామాయణం నుండి)

***లక్ష్మణ చూడు నా "లా" వంచు విజయలక్ష్మీ ధనుర్ఘోష లక్షణం బెసగ నెలకొని వినువీధి నిజదృష్టి నిలిపినాడట..*** (ఇది గోనబుద్ధారెడ్డి గారు వ్రాసిన రంగనాథ రామాయణంలోని వాక్యం)

వీరు చేస్తున్న దుష్కార్యాన్ని గమనిస్తూనే ఒక్కసారిగా విల్లు ఎక్కుపెట్టి నారి సారించి మానవాస్త్రం మంత్రించి విడిచిపెట్టాడు!

అది రయ్యిన దూసుకుంటూ వెళ్ళి మారీచుడికి తగిలి వాడిని తోసుకుంటూ తీసుకెళ్ళి నూరుయోజనాల దూరంలోని సముద్రంలో పడవేసింది! ఆ దెబ్బకు వాడిదిమ్మతిరిగి కళ్ళు బైర్లుగమ్మి మూర్ఛపోయాడు.

మరలా క్షణం కూడా వ్యవధి లేకుండా ఆగ్నేయాస్త్రాన్ని అభిమంత్రించి సుబాహుడి మీదకు వదిలాడు. అది వాడి గుండెల మీద పిడుగులా పడి శరీరాన్ని చీల్చి ఛిద్రం చేసి వాడిని నేల కూల్చింది!

మిగిలిన రాక్షసులందరూ రాముడు ప్రయోగించిన వాయవ్యాస్త్రం దెబ్బకు ఎక్కడివారక్కడ చెల్లాచెదురై చెట్టుకొకరు పుట్టకొకరుగా నేల కూలారు!

యజ్ఞం నిర్విఘ్నంగా పరిసమాప్తమయ్యింది. ..(సశేషం)

# వీళ్ళు.. వాళ్ళవుతున్నారా?

(మొదటి పేజీ తరువాయి)

వచ్చిందనుకున్న ప్రతిసారీ ప్రజలు వారినే గెలిపించారు. మార్పు రాలేదనుకున్న తర్వాత వారినే మార్చేశారు. ఇలా కాంగ్రెస్‌పార్టీ ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలతో ప్రత్యామ్నాయంగా ప్రజల అభిమానాన్ని చూరగొంటూనే ఉంది. మళ్లీ చతికిలబడుతూనే ఉంది.

## హిందుత్వ నినాదంతో గద్దెనెక్కిన బీజేపీ..!

ఇదే క్రమంలో..... "కాంగ్రెస్ ముక్త్ భారత్" అన్న నినాదంతో భారతీయ జనతా పార్టీలోని యువరక్తం సరికొత్త భారతాన్ని నిర్మిస్తాం అంటూ ముందుకు వచ్చింది. అప్పటికే కాంగ్రెస్ పార్టీ వల్ల మరోసారి విసిగి వేసారిన ప్రజలు ఎన్డీయే వైపు మళ్ళీ చూడటం మొదలు పెట్టారు. సరిగ్గా అదే సమయంలో మత తత్వ పార్టీ అనే ముద్రను బీజేపీ మీద వెయ్యాలని చూసిన కాంగ్రెస్ పార్టీ చతికిలబడక తప్పలేదు. ఆ ముద్ర అద్వానీ విషయంలో బలహీనతగా పనికొచ్చిందేమో గానీ , మోడీ విషయంలో మాత్రం బలంగా బాటలు వేసింది. హిందూ మతానికి బీజేపీ తప్ప, మరో దిక్కు లేదు అనేంతగా బీజేపీని ప్రజల్లోకి తీసుకు వెళ్ళడంలో కాంగ్రెస్‌పార్టీ పెద్ద విజయమే సాధించింది. ఫలితంగా పదేళ్ళ పాలన తర్వాత బీజేపీకి అధికారాన్ని అప్పగించి మన్మోహన్ సర్కార్ నిష్క్రమించాల్సిన పరిస్థితి వచ్చింది. దీనికి కారణం కాంగ్రెస్ అనాలోచిత విధానాలే. అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పిదాలే. ఇదే అదనుగా బీజేపీ బలపడేందుకు ప్రయత్నించింది. కొత్త రక్తాన్ని బలంగా చూపించింది. తాము వస్తే రాజకీయాల్లోనే కాదు, అన్ని రంగాల్లో మార్పు సుస్పష్టంగా చూపిస్తామని స్పష్టంగా చెప్పింది. ఫలితంగా 2014 లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.

## మోడీయే పార్టీ... పార్టీ అంటే మోడీయే అన్నట్లుగా!

అలా పదేళ్ళు గడిచాయి. ఈ క్రమంలో మోడీ జోలికి వెళ్ళటానికి ఎన్నో పార్టీల నుంచి ఎంతో మంది నేతలు ప్రయత్నించారు. అయితే రామాయణంలో వాలిలాగా మోడీ ఎప్పటికప్పుడు బలపడుతూనే వచ్చారు. ఎవరైనా నేరుగా వాలితో యుద్ధానికి దిగితే... వారి బలమంతా గుంజేసుకునే వరం వాలికి ఉంది. సరిగ్గా మోడీది కూడా అలాంటి పరిస్థితే. ఛాయ్ వాలా అనే మాటను మోడీ బలంగా వినియోగించుకున్నారు. చౌకీదార్ అనే మాటను అంతకంటే బలంగా ఉపయోగించుకున్నారు. ఇటీవల 'పరివార్ లేని వాడు' అనే నిందను కూడా సానుకూలంగా మలచుకోవటం బహుశా మోడీకి మాత్రమే చెల్లింది. ఇలాంటి పరిస్థితుల్లో మోడీని కాంగ్రెస్ ఢీకొనగలదా అనే సందేహాలు రాకమానవు. ఎందుకంటే మోడీ ప్రపంచ స్థాయి నాయకుడిగా ఎదుగుతున్నారన్నది నిర్వివాదాంశం. ప్రపంచవ్యాప్తంగా భారతదేశ గుర్తింపును పెంచుతున్నారన్నది ఒప్పుకుని తీరాల్సిన వాస్తవం. అయితే ఇవన్నీ తెలిసిన జనాలు తక్కువ శాతమే. ఇలాంటి వాటి వల్ల పడే ఓట్ల శాతం కూడా తక్కువేనని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.

## కాంగ్రెస్ తప్పులే బీజేపీకి కలిసొచ్చాయి?

ఒకప్పుడు కాంగ్రెస్ సరిగ్గా ఇలాంటి తప్పిదమే చేసింది. కేంద్రంలో ఉన్న అధికారాన్ని చూసుకుందే తప్ప... క్షేత్ర స్థాయిలో బలపడుతున్న బీజేపీని మాత్రం విస్మరించింది. అందుకు తగిన మూల్యం భారీగా చెల్లించుకోవలసి వచ్చింది. ఇది చాలదు అన్నట్లు అనేక వ్యవస్థలను తమకు అనుకూలంగా చేసుకుని పగ తీర్చుకునే ప్రయత్నాలు చేసింది. ఇలాంటి పరిస్థితులను బీజేపీ తనకు అనుకూలంగా మలచుకుని... ఈ రాళ్ళన్నింటితో మేలి రకం మెట్లు నిర్మించుకుని విజయ పథంలో ముందుకు సాగింది. ఆ సమయంలో కాంగ్రెస్ మాత్రం విసిరిన రాళ్ళను చూస్తుందే తప్ప... అవి తమ పునాదివి అనే సంగతిని మాత్రం విస్మరించింది.

నిజానికి ఆరోజు బీజేపీ ప్రధాన బలం కాంగ్రెస్ అని చెప్పటంలో ఎలాంటి సందేహం లేదు. కేవలం కాంగ్రెస్ కారణంగానే బీజేపీ గెలవగలిగింది. ఢిల్లీలో కేజ్రీవాల్ అధికారంలోకి రావటమే ఇందుకు పెద్ద నిదర్శనం. ప్రజలు బీజేపీని కాంగ్రెస్‌కు బలమైన ప్రత్యామ్నాయంగా చూడటం వల్లనే బీజేపీ గెలవగలిగింది. ఈ విషయాన్ని బీజేపీ బయటకు చెప్పకపోయినా.... వారందరికీ తెలిసిన వాస్తవం ఇది.

## కాంగ్రెస్ చేసిన తప్పునే ఇప్పుడు బీజేపీ చేస్తోందా?

దాదాపు పదేళ్ళ తర్వాత కూడా బీజేపీ కాంగ్రెస్ ముక్త్ భారత్ నినాదాన్ని కొనసాగించటం, కాంగ్రెస్‌ను కుటుంబ పార్టీ అని తూలనాడుతూనే ఉండటం.... సరిగ్గా కాంగ్రెస్ పాత తప్పిదాలనే గుర్తు చేస్తున్నాయి. మన్మోహన్‌సింగ్‌ను పదేళ్ళ ప్రధానిగా కొనసాగించిన తర్వాత కూడా, ఆ తర్వాత పదేళ్ళ బీజేపీ అధికారాన్ని అనుభవించిన తర్వాత కూడా, అంటే దాదాపు రెండు దశాబ్దాల తర్వాత కూడా కాంగ్రెస్ గురించి చెప్పటానికి బీజేపీకి ఇంతకంటే ఇంకే కారణాలు దొరకలేదా అన్నదే అసలు ప్రశ్న. ఈ మధ్యలో రాహుల్ గాంధీలో మార్పు సైతం స్పష్టంగా కనిపిస్తోంది. మన్మోహన్ ప్రభుత్వం కొనసాగుతున్న సమయంలో రాహుల్‌గాంధీ మాటలు, నిర్ణయాలు బీజేపీకి మంచి ఆయుధాల్లాగా దొరికాయి. దీనికి కారణం అప్పుడు బీజేపీ అధికారంలో లేకపోవటం మాత్రమే. కానీ ఇప్పుడు బీజేపీ నేరుగా రాహుల్ గాంధీ మీద విమర్శలు గుప్పిస్తోంది. అంటే రాహుల్ గాంధీ ఎదిగాడన్న విషయాన్ని బీజేపీ నేరుగా ప్రజలకు గుర్తు చేసే ప్రయత్నాలు చేస్తోంది. కాంగ్రెస్ విజయానికి ఇంత కంటే గొప్ప కారణం అవసరమా అన్నదే మరో ప్రశ్న.

బీజేపీ చేస్తున్న మరో తప్పు... క్షేత్రస్థాయి పరిస్థితుల్లో మార్పు తీసుకురాలేకపోవటమే. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పదేళ్ళ తర్వాత కూడా తెలుగు రాష్ట్రాల్లో ఎందుకు తన ప్రభావాన్ని చూపలేకపోయింది. అధికారంలో లేకపోయినా ఇటీవల తెలంగాణలో కాంగ్రెస్ విజయదుంధుభికి కారణం ఏమిటి? ప్రజలు పార్టీ మార్పును కోరుకుంటే గెలవటానికి కాంగ్రెస్‌కు ఎన్ని అవకాశాలు ఉన్నాయో, బీజేపీకి సైతం అన్ని అవకాశాలు ఉన్నాయి. కానీ ప్రజలు కాంగ్రెస్ వైపే మొగ్గు చూపారు. అంటే క్షేత్ర స్థాయిలో పరిస్థితి బీజేపీకి కనిపించటం లేదు. కాదు... కాదు... కనిపించనివ్వటం లేదు. ఈశాన్య భారతం వరకూ పాకిన బీజేపీ విజయపరంపర దక్షిణాదికి ఎందుకు చేరలేకపోతోంది. మోడీ, అమిత్ షా, నడ్డా లాంటి నాయకులు ఇక్కడ విజయాన్ని ఎందుకు ముద్దాడలేకపోతున్నారు. కాంగ్రెస్ మాత్రమే అలవోకగా అనేక పరాజయాల తర్వాత కూడా ఇక్కడ విజయాలను ఎందుకు అందుకోగలుగుతోంది అన్నది బీజేపీ వేసుకోవలసిన ప్రశ్న.

## చరిష్మా పెంచుకుంటున్న కాంగ్రెస్!

భారత్ జోడో యాత్ర రూపంలో రాహుల్ గాంధీ ఇమేజ్‌తో పాటు, కాంగ్రెస్ ఇమేజ్ కూడా దేశంలో కాస్తంత పెరిగింది. ఇది ఇలానే ముందుకు సాగితే మళ్ళీ ప్రజలు కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతారనటంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఇక్కడ బీజేపీ చేస్తున్న తప్పిదం ఒక్కటే... తమ విజయాల గురించి చెప్పుకోకుండా... పదేళ్ళ పాలన తర్వాత కూడా కాంగ్రెస్ తప్పులనే ఎత్తి చూపుతోంది. ఇటీవల తమ విజయాల గురించి చెప్పుకోవాలని మోడీ నాయకత్వంలోని భారత ప్రభుత్వం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర అనే కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా చేపట్టింది. అయితే సరైన ప్రణాళిక లేకుండా మొదలైన ఈ కార్యక్రమం చాలా రాష్ట్రాల్లో మమ అనే విధంగా సాగిందే తప్ప, బీజేపీకి ఓటు బ్యాంకును పెంచేలా మాత్రం సాగలేదు. దానికితోడు గతంలో ఓడిపోవటానికి ముందు అద్వానీ చెప్పిన "భారత్ వెలిగిపోతోంది" అనే నినాదానికి ఏ మాత్రం తీసిపోని విధంగా వికసిత్ భారత్ నినాదం ఉంది. దానికి తోడు బీజేపీ ప్రభుత్వం పేరు మోదీ ప్రభుత్వంగా మారింది. అంటే గతంలో కాంగ్రెస్‌లో బలంగా కనిపించే వ్యక్తి పూజ, విజయవంతంగా బీజేపీ జీన్స్‌లోకి బలంగా చొచ్చుకుపోయింది.




బిఆర్ యాడ్స్ అధినేత తవ్వా శ్రీనివాసులు - యోగవల్లిల కుమారుడు అభిలాష్ - శ్వేత (వడ్లపూటి శ్రీనివాసులు - సువర్ణలక్ష్మిల కుమార్తె)ల పెళ్లి ఏప్రిల్ 4వ తేదీ నెల్లూరులో జరిగింది. కొత్త జంటకు 'లాయర్' శుభాశీస్సులు.

## భాజపా గెలుపు నల్లేరు మీద నడకేం కాదు!

బీజేపీ మాత్రం 400 సీట్లు సాధించే తీరతామని చెప్పటం మానలేదు. నిజంగా సాధిస్తామన్న ధీమా ఉంటే ఇన్నిమార్లు చెప్పాల్సిన అవసరం లేదు. గతంలో బీజేపీ ఇలా చెప్పిన దాఖలాలు కూడా లేవు. కానీ ఇప్పుడు మాత్రం అదే పనిగా సీట్ల గురించి చెబుతోంది. దీనివల్ల బీజేపీ ఓటింగ్ మిషన్లను మేనేజ్ చేస్తుందన్న అపోహలకు మరింత బలం కలిగింది. నిజానికి అలాంటిదేమీ జరుగుతుందని మనం అనుకోవలసిన అవసరం లేదు. భారతదేశంలో కోర్టులతో పాటు, ఎన్నికల సంఘం కూడా అంతే బలంగా ఉందనటంలో ఎలాంటి సందేహం లేదు. అధికారంలో ఉన్న వారు ఎన్నికలను ప్రభావితం చేయగల పరిస్థితుల్లో ప్రస్తుతమైతే లేరన్నది నిర్వివాదాంశం. ఈ పరిస్థితుల్లో ప్రజలకు నమ్మకం కలిగించేందుకు బీజేపీ చాలా కష్టపడాల్సిన అవసరం ఉంది.

కాంగ్రెస్ కూడా కష్టపడాల్సి ఉన్నప్పటికీ... ప్రస్తుతం ఆ పార్టీ అధికారంలో లేదు గనుక, తదుపరి విజయం కోసం కాంగ్రెస్ 50శాతం కష్టపడినా సరిపోతుంది. కానీ బీజేపీ 150శాతానికి మించి కష్టపడాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా క్షేత్ర స్థాయిలో ఉన్న క్యాడర్ గురించి ఆలోచించాల్సిన ఆవశ్యకత ఉంది. ఆర్.ఎస్.ఎస్. రూపంలో బీజేపీకి ఓ బలమైన బలగం ఉందని అందరూ భావిస్తారు. అదే నిజం కూడా. అక్కడ నుంచి పెద్ద పెద్ద నాయకులు పుట్టుకొచ్చి బీజేపీకి అండగా నిలిచారు. వారి విషయ పరిజ్ఞానం కూడా మరింత విశేషమైందే. కానీ ఇప్పుడు బీజేపీని నమ్ముకున్న పాత నాయకులంతా ఆర్థికంగా నిలదొక్కుకోలేని స్థితిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆర్థికంగా బలంగా ఉన్న ఇతర పార్టీల నాయకులకు బీజేపీ సాదర ఆహ్వానం పలుకుతోంది. ఇది నిజానికి కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన తప్పిదం. ఓటమికి గల అనేక కారణాల్లో ఒకటి. అధికార పార్టీలోకి వలస వచ్చారంటే వారు కచ్చితంగా డబ్బు బలంతో పాటు, అధికార బలం కూడా కావాలని వచ్చే వారే. వీరి విషయంలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవలసిన బాధ్యత బీజేపీ మీదే ఉంది.

ఇతర పార్టీల నుంచి వస్తున్న సీనియర్ నాయకులను బీజేపీ తన బలంగా భావిస్తోంది. కానీ బీజేపీ గతంలో బలంగా వినిపించిన వయసు నిబంధనకు ఇలాంటి అంశాల వల్ల తూట్లు పడుతున్నాయి. అదే సమయంలో కాంగ్రెస్‌లో కొత్త రక్తం కనిపిస్తోంది. ఇటీవల తెలంగాణలో రాజ్యసభకు ఒక యువకుడికి అవకాశం ఇవ్వటం ద్వారా కాంగ్రెస్ తనలో వస్తున్న మార్పును చెప్పకనే చెప్పింది. కానీ అధికారంలో ఉన్న బీజేపీ అలాంటి ప్రయత్నాలేవీ చెయ్యకపోవటం ఆశ్చర్యంగానే ఉంది. దానికి తోడు విజయం వెనుక పరిగెత్తాలన్న బీజేపీ ఆత్రుత వారి ప్రతి అడుగులోనూ కనిపిస్తోంది. గవర్నర్‌గా ఉన్న తమిళసైకి ఎంపీ టికెట్ ఇచ్చి బరిలో దించటం వెనుక కారణం తెలుసుకోలేనంత అమాయకత్వంలో ప్రజలు లేరు.

## మేల్కోకపోతే.. కోల్పోతారు!

అదృష్టవశాత్తు కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో సింహభాగం మీడియా ఇంత విస్తృతంగా లేదు. అందుకే కాంగ్రెస్ తప్పిదాలకు మూల్యం చెల్లించుకోవటానికి సమయం పట్టింది. కానీ బీజేపీ విషయంలో మాత్రం పరిస్థితి అలా లేదు. మీడియా చాలా అభివృద్ధి చెందింది. తప్పిదాలను ఇట్టే పసిగట్టే పరిస్థితుల్లో జనాలు ఉన్నారు. ఈ సమయంలో పాత కాంగ్రెస్‌లా మారే ప్రయత్నం బీజేపీకి చేటు తెస్తుంది. కొన్ని విషయాలను వారి భాషలోనే చెబితే బలంగా అర్థమౌతుంది. అందుకే కఠోపనిషత్తులోని ఈ వాక్యాన్ని ఈ సమయంలో గుర్తు చేయటం సబబుగా ఉంటుందేమో. స్వామి వివేకానంద సైతం అనేక సందర్భాల్లో ఇదే విషయాన్ని గుర్తు చేశారు.

***ఉత్తిష్ఠత! జాగ్రత!***
***ప్రాప్యవరాన్ నిబోధత క్షురస్య ధారా***
***నిశితా దురంతయా దుర్గ పథస్తత్కవ యోవదంతి***

లేవండి..! మేల్కొనండి..! గమ్యాన్ని చేరే వరకూ విశ్రమించకండి. నడవాల్సిన మార్గం మరింత దుర్గమమైనది. ఇలాంటి దుర్గమమైన మార్గంలో సరిగా నడవాలంటే ఏనుగు మీద కూర్చుని నడిస్తే సరిపోదు. కిందకు చూడాలి. అవసరమైతే కిందకు దిగాలి. పరిస్థితిని అంచనా వేసుకోవాలి. ప్రణాళికలు రచించుకోవాలి. ఏనుగు మీద కూర్చునే ప్రణాళికలు రచిస్తామంటే మాత్రం అది కాంగ్రెస్‌కు బలంగా మారుతుందనే విషయాన్ని బీజేపీ గుర్తించాలి. ఓడిపోయినా కొత్త తప్పిదాల ద్వారా ఓడిపోతే ఫర్వాలేదు. కానీ పాత తప్పిదాల ద్వారా ఓడితే మాత్రం దిద్దుకోవటం చాలా కష్టం. అందుకే వాళ్ళు వీళ్ళుగా మారే క్రమం నుండి బీజేపీ ఇప్పటికైనా బయటపడాలి..!

# ఈదూరులో.. నవరాత్రి ఉత్సవాలు

తోటపల్లిగూడూరు మండలం ఈదూరు గ్రామంలో కొలువైవున్న శ్రీ కోదండరామస్వామి, శ్రీ అభయాంజనేయస్వామి దేవస్థానంలో ఈనెల 9 నుంచి వార్షిక వసంత నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈనెల 14న శ్రీ అభయాంజనేయస్వామి వారికి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ రావి మోహన్‌చౌదరి-దుర్గాభవానిల ఉభయకర్తృత్వంలో ప్రత్యేక అలంకారాలు, పూజలు జరుగుతాయి. 16వ తేదీ రాత్రి స్వామివారికి హనుమంతసేవ నిర్వహిస్తారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని 17వ తేదీ ఉదయం 10 గంటలకు ఆలయ అనువంశిక ధర్మకర్త రావి రామచంద్రయ్యనాయుడు ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణోత్సవం, రాత్రి గరుడసేవ, 18న పట్టాభిషేక మహోత్సవం, గజవాహనసేవ, 19న గంధవడి ఉత్సవం, ఏకాంతసేవ జరుగుతాయి.



## 18 వరకు సంగంలో...
# సంగమేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

మండల కేంద్రమైన సంగంలో ప్రాచీన కాలం నుంచి కొలువై ఉన్న శ్రీ సంగమేశ్వరస్వామి దేవాలయంలో ఈనెల 9 నుంచి స్వామివారికి వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. కోరిన కోర్కెలు తీర్చే దైవంగా ప్రసిద్ధి చెందిన ఈ దేవాలయాన్ని పురాణకాలంలో పరశురాముడు ప్రతిష్ఠించినట్లు ప్రతీతి. ఉత్సవాల కోసం ఆలయ ప్రాంగణమంతా చలువ పందిళ్ళు వేశారు, పూలమాలలతో అలంకారాలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు సాయికుమార్‌శర్మ ఆధ్వర్యంలో అనునిత్యం జరుగుతున్న పూజలతో ఆలయం కళకళలాడుతోంది. జిల్లా నుంచే కాక, రాష్ట్ర రాష్ట్రేతర ప్రాంతాల నుంచి కూడా పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి ఈ బ్రహ్మోత్సవాల్లో పాల్గొంటున్నారు. 9న త్రిశూలేశ్వర (శూల) పయనం, ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. 10న చప్పరసేవ, 11న రావణ సేవ కన్నులపండువగా నిర్వహించారు. 12న శుక్రవారం నాడు నందిసేవ నేత్రపర్వంగా ఉంటుంది. 13న ఎంతో విశిష్టమైన రథోత్సవం జరుగుతుంది. ఈ ఉత్సవానికి చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజలు వేలసంఖ్యలో తరలివస్తారు. 14న కళ్యాణోత్సవం, 15న వసంతోత్సవం, 16న పారువేట, 17న ఏకాంతసేవ జరుగనున్నాయి. 18న శాంతి ఉత్సవంతో బ్రహ్మోత్సవాలు పూర్తవుతాయి.

# ఫ్రెండ్స్ వాకర్స్.. ఉగాది వేడుకలు



ఉగాది పండుగ సందర్భంగా ఈనెల 9న నెల్లూరులోని ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాఘవాచార్యులవారి పంచాంగ శ్రవణం అందరినీ ఆకట్టుకుంది. క్రోధి నామ సంవత్సరం కోపతాపాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి, ప్రజలు సంయమనం పాటించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న 70 మంది తెలుగువారి సంప్రదాయ దుస్తులు ధరించి రావడం ప్రత్యేక ఆకర్షణగా చూపరులను ఆకట్టుకుంది. వచ్చిన వారందరికీ వాకర్స్ నిర్వాహకులు ఉగాది పచ్చడి, పులిహోర, గుగ్గిళ్ళు పంపిణీ చేశారు. అసోసియేషన్ అధ్యక్షులు బిరదవోలు రామమోహన్‌రెడ్డి, కార్యదర్శి షేక్ నజీర్ అహ్మద్, కోశాధికారి శానంపూడి సుబ్బారాయుడు, వాకర్స్ ఇంటర్నేషనల్ కో-ఆర్డినేటర్ నలుబోలు బలరామయ్యనాయుడు, వినుకొండ వెంకటేశ్వర్లు, ఏకొల్లు రాఘవరెడ్డి, కొండూరు సుబ్బారావు, కిలారి శ్రీనివాసులు నాయుడు, ప్రసాద్‌నాయుడు, పత్తిపాటి రమణయ్య, మురళి, సతీష్, సోను తదితరులు పాల్గొన్నారు.

# సంగంలో.. గ్రావెల్ టిప్పర్ల పట్టివేత

అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ తరలించేందుకు సిద్ధంగా ఉన్న రెండు ఖాళీ టిప్పర్లను ఇటీవల స్పెషల్ స్క్వాడ్ అధికారులు పట్టుకున్నారు. సంగంలోని ఎత్తిపోతల స్కీమ్ సమీపంలో ఉన్న ఆ ఖాళీ టిప్పర్లను పోలీసులు స్వాధీనం చేసుకుని, సంగం పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

# నేత్రదానం



నెల్లూరు బాలాజీనగర్‌లోని సరస్వతి నగర్‌కు చెందిన కె.నారాయణ(80) ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఆయన నేత్రాలను కుటుంబసభ్యుల అంగీకారంతో జిల్లా అంధత్వ నివారణ సంస్థ, నేత్రదాన కౌన్సిలర్ బాలాజీసింగ్, ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రి టెక్నీషియన్ లాలేష్ సేకరించి, నేత్రదానం సర్టిఫికెట్‌ను అందజేశారు.

# అన్నపూర్ణ ఆంధ్రను..'అప్పు'లాంధ్రగా చేశారు

## సీఎం జగన్‌పై సోమిరెడ్డి మండిపాటు



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చేతిలో రాష్ట్రం అన్నివిధాలా సర్వనాశనమైపోయిందని, అన్నపూర్ణలాంటి ఆంధ్రప్రదేశ్‌ను అప్పులాంధ్రగా చేశారని, ఈ అరాచక ప్రభుత్వాన్ని గద్దె దింపాలని మాజీ మంత్రి, సర్వేపల్లి టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈనెల 10న ఆయన సర్వేపల్లి నియోజకవర్గంలోని తోటపల్లిగూడూరు మండలం కోవెరపాళెం, తోటపల్లి పంచాయతీల పరిధిలోని పలుప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి, రాష్ట్రంలో జగన్‌పాలన అంతా అధ్వాన్నంగా ఉందని ప్రజలకు వివరించారు. ఇప్పటికే సీఎం జగన్ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేశారని, రాష్ట్ర ప్రజలను తాకట్టుపెట్టి, అప్పులు తెచ్చి సొంతమనుషులకు ఇస్తున్నారని, అప్పులు చేయడంలో జగన్ దేశంలోనే నెంబర్-1గా నిలుస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇలాంటి ముఖ్యమంత్రి దేశంలో మరెక్కడా ఉండరని విమర్శించారు. రాష్ట్రం బాగుపడాలంటే రానున్న ఎన్నికల్లో ప్రజలు తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

# బీజేపీకి ఓటు..రాష్ట్రానికి చేటు

- సీపీఎం రాష్ట్రనేత విమర్శ




బీజేపీకి ఓటేస్తే రాష్ట్రానికి చేటని, ప్రజలు ఆ మతతత్వ పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈనెల 10న ఆయన నెల్లూరులోని డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞానకేంద్రంలో నెల్లూరు నగర శాసనసభ అభ్యర్థిగా సీపీఎం నుంచి పోటీ చేస్తున్న మూలం రమేష్ పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీపీఎం జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్న మూలం రమేష్ గతంలో కౌన్సిలర్‌గా పనిచేశారని గుర్తుచేశారు. ప్రజల పక్షాన పోరాడే అభ్యర్థి రమేష్‌ను ఈ ఎన్నికల్లో గెలిపించుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, సీపీఐ నాయకుడు దామా అంకయ్య, సీపీఎం నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, చంద్ర రాజగోపాల్, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్యం..సమాజానికెంతో అవసరం



ఉగాది సందర్భంగా ఈనెల 9న నెరసం (నెల్లూరు జిల్లా రచయితల సంఘం) ఆధ్వర్యంలో ఈసారి అనాథలు, దివ్యాంగులకు ఉగాది పురస్కారాలను అందజేశారు. స్థానిక టౌన్‌హాలు రీడింగ్‌రూమ్‌లో నెరసం అధ్యక్షుడు అనుమల జయప్రకాష్ అధ్యక్షత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో నారాయణ దంత కళాశాల డీన్ డాక్టర్ ఎన్ శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ సాహిత్యం సమాజానికి ఎంతో అవసరమన్నారు. విద్యార్థుల్లో కవిత్వంపై మక్కువ పెంచేందుకు ఉపాధ్యాయుల, తల్లిదండ్రులు కృషిచేయాలన్నారు. అనంతరం జరిగిన కవిసమ్మేళనంలో పాల్గొన్న వారిని నిర్వాహకులు సన్మానించారు. నారాయణ దంత కళాశాల హెచ్ఓడి కన్నన్, పిఎంపి జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్, మజ్జిగ ప్రభాకర్‌రెడ్డి, కోడూరు హరినారాయణరెడ్డి, చలంచర్ల భాస్కర్‌రెడ్డి, వేదం సూర్యప్రకాష్, మాటేటి రత్నప్రసాద్, తన్నీరు శశికళ తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన అష్టావధానం



నెల్లూరులోని జెట్టి శేషారెడ్డి విజ్ఞానకేంద్రం, సాహితీ స్రవంతిల ఆధ్వర్యంలో ఈనెల 8న శ్రీ క్రోధి నామ నూతన సంవత్సర ఉగాది సంబరాలలో భాగంగా జరిగిన అష్టావధానం అందరినీ అలరించింది. ఎనెల్ హాస్పిటల్ వారి సౌజన్యంతో శతావధాని కొండపి మురళీకృష్ణ అష్టావధానం చేశారు. ఈతకోట సుబ్బారావు ఆధ్వర్యంలో అవధాని కొండపిని, ప్రముఖ పద్యకవి మెట్టు రామచంద్రప్రసాద్‌ని, పృచ్ఛకులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. పృచ్ఛకులుగా కవిపండితులు డాక్టర్ ఎస్ఎస్ఆర్‌కె ప్రసాదరావు (సింహరాజ్), డా. టేకుమళ్ల వెంకటప్పయ్య, పోలవరపు లక్ష్మీనరసింహారావు, బొగ్గరపు రాధాకృష్ణమూర్తి, అగస్త్యరాజు సుబ్బారావు, చీమకుర్తి వెంకటేశ్వరరావు, కోట రాజశేఖర్, సుధామురళి పాల్గొన్నారు.

# టూకీగా...



## దివ్యాంగ విద్యార్థులకు.. 'స్వర్ణ టోల్‌ప్లాజా' వితరణ

వెంకటాచలంలోని స్వర్ణ టోల్‌ప్లాజ్ ప్రై.లి యాజమాన్యం వారు ఈనెల 8న కోవూరులోని భవిత కేంద్రంలో ఉన్న దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీకి సంబంధించి సుమారు రూ. 60వేల విలువచేసే ఉపకరణాలను వితరణగా అందజేశారు. వాటిని మండల విద్యాశాఖ అధికారి వై.చెంచులక్ష్మమ్మ చేతులమీదుగా దివ్యాంగులకు పంపిణీ చేశారు.

## మాదరాజుగూడూరులో పంటల పరిశీలన

నెల్లూరు రూరల్ మండలంలోని మాదరాజుగూడూరులో ఈనెల 8న జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి పి.సత్యవాణి పంటలను పరిశీలించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్నందున రైతులు పెసర, మినుము, నువ్వులు వంటి ఆరుతడి పంటలపై దృష్టి సారించాలన్నారు. వ్యవసాయశాఖ ఏ.డి ఎన్.శ్రీనివాసులు, నాగమోహన్, అనిత పాల్గొన్నారు.

## పొదలకూరులో పేదముస్లిమ్‌లకు రంజాన్ తోఫా

రంజాన్ పండుగను పురస్కరించుకుని పొదలకూరులోని పెద్దమసీదులో మతగురువు మౌలానా ముస్తాక్ మదని ఆధ్వర్యంలో ఓ ట్రస్ట్ సహకారంతో 2 వందలమంది ముస్లిమ్‌లకు వస్త్రాలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ట్రస్ట్ సభ్యులు సయ్యద్ రియాజ్ అహ్మద్, అబ్బాస్ షరీఫ్, మతపెద్దలు ఫయాజ్ అహ్మద్, నన్నేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ముసునూరులో దివ్యాంగులకు అన్నం ప్యాకెట్లు

రంజాన్ పండుగను పురస్కరించుకుని కావలి రూరల్ మండలంలోని ముసునూరు దివ్యాంగుల కాలనీలో 'హ్యాపీ' సేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా ఆధ్వర్యంలో దివ్యాంగులకు అన్నం ప్యాకెట్లు పంపిణీ చేశారు. కాలనీ అధ్యక్షులు మండల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## లింగంపల్లిలో మెగా ఉచిత వైద్యశిబిరం

పొదలకూరు పంచాయితీ లింగంపల్లి స్కిల్ డెవలప్‌మెంట్ భవనంలో ఈనెల 8న అగ్నేష్ చారిటబుల్ ఫౌండేషన్, అగ్నేష్ మల్టీపర్పస్ డెవలప్‌మెంట్ సొసైటీ, ఎన్ఆర్ఐ టి.మైఖేల్, ఎన్‌వి ప్రసాద్ ఆధ్వర్యంలో మెగా ఉచితవైద్య శిబిరం నిర్వహించారు. పలువురు డాక్టర్లు 150 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.

## కలువాయి విద్యార్థినులకు ఎంసెట్ మెటీరియల్

ఎంసెట్‌లో తమ స్కూల్ విద్యార్థినులు ఉత్తమంగా రాణించాలని ఆకాంక్షిస్తూ, కలువాయిలోని బీవీఎన్ఆర్ జడ్పీ హైస్కూల్‌లో సీనియర్ ఇంటర్ విద్యార్థినులకు ఎంసెట్ మెటీరియల్‌ను ఉచితంగా ఇచ్చారు. ఉపాధ్యాయుడు ఉదయగిరి లక్ష్మీనారాయణ సహాయంతో, ప్రధానోపాధ్యాయుడు ఎస్‌డి అబ్బాస్ అలీ ఆధ్వర్యంలో ఈనెల 8న ఈ పంపిణీ జరిగింది.

## ఆత్మకూరులో మజ్జిగ చలివేంద్రం

ఈ ఎండల దెబ్బకు అల్లాడుతున్న పాదచారుల కోసం ఆత్మకూరులో లయన్స్‌క్లబ్ వారు హనుమాన్ జంక్షన్ ప్రాంతంలో ఈనెల 8న చల్లని మజ్జిగ చలివేంద్రం ఏర్పాటుచేసి ప్రజల దాహార్తి తీరుస్తున్నారు. దీంతో స్థానికులు లయన్స్‌క్లబ్ సేవలను అభినందిస్తున్నారు.

## బుడమగుంట గిరిజనులకు బిర్యానీ

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కావలి రూరల్ బుడమగుంటలోని సుమారు వందమంది నిరుపేద గిరిజనులకు విజయభారత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బిర్యానీ, అరటిపండ్లు, పిల్లలకు బిస్కెట్‌ప్యాకెట్లు పంపిణీ చేశారు. ట్రస్ట్ అధ్యక్షులు వై.కిరణ్‌కుమార్, స్వచ్ఛందసంస్థల గౌరవాధ్యక్షుడు షేక్ ఖాదర్‌బాషా, దాత జమీల్‌బాషా పాల్గొన్నారు.

## గ్రామదేవతల ఆలయాలకు పూజాసామగ్రి

ముత్తుకూరు మండలంలోని పలు గిరిజన ప్రాంతాల్లో ఉన్న గ్రామదేవతల ఆలయాలకు సనాతన ఫౌండేషన్ మండల కన్వీనర్ వావిళ్ళ మౌనిక ఆధ్వర్యంలో ఈనెల 8న పూజాసామగ్రిని అందజేశారు. మన సనాతన సంప్రదాయాలను, హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలన్నారు. ఫౌండేషన్ సభ్యులు రమణమ్మ, మొలకయ్య, ఈశ్వరయ్య పాల్గొన్నారు.



- ప్రభాకరరెడ్డిది పరుల సొమ్ము కోసం ఆశించే మనస్తత్వం కాదు.
- అక్రమంగా, అడ్డగోలుగా సంపాదించవలసిన అవసరం ఆయనకి లేదు.
- దాడులు, దుర్మార్గాలు, దౌర్జన్యాలు, దోపిడీలు ఆదాలకి అసలు చేత కాదు.
- పదవులని అడ్డం పెట్టుకుని బ్రతికే కుటుంబం ఆయనది కాదు.
- ప్రజలకోసం, ప్రజా సేవ కోసం తన సొంత నిధులను ఖర్చుచేసే నిస్వార్థ ప్రజా సేవకుడు ఆదాల ప్రభాకరరెడ్డి.
- సాయం అడిగిన వారికి కాదు, లేదు అనకుండా అండగా నిలిచే మనస్తత్వం ఆదాల సొంతం.
- నిరంతరాయంగా, నిర్విరామంగా సమాజ సంక్షేమం కోసం తపించే లక్షణం ఆదాలది.
- అజాతశత్రువుగా.. అందరివాడిగా... పిలిపించుకుంటున్న ఆదర్శ రాజకీయవేత్త ఆదాల.

# అందరివాడు ఆదర్శ నాయకుడు

# అభివృద్ధి సాధకుడు ఆదాల



## ఉప్పొంగిన అభిమానం వేలాదిగా తరలివచ్చిన జనం!

నెల్లూరు పార్లమెంటు సభ్యుడిగా ఉన్న ప్రభాకరరెడ్డిని 14 నెలల క్రితం నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా వైసీపీ అధిష్టానం నియమించింది.

ఆదాల ప్రభాకరరెడ్డి అంటే అందరివాడుగా పేరు. ఆయన సహాయం కోరి వచ్చే వ్యక్తి ఏ పార్టీకి సంబంధించిన వాడన్న అవసరం ఆయనకి లేదు. రాజకీయాలని అడ్డం పెట్టుకుని అడ్డంగా సంపాదించుకోవడానికి ఆయన రాజకీయాలలోకి రాలేదు. అశేష వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింపచేసుకుని జీవితంలో ఆర్థికంగా స్థిరపడిన తరువాత, కేవలం సేవే పరమావధిగా రాజకీయాలలోకి వచ్చారు. తనకి సాధ్యమైనంత వరకు తనవద్దకు వచ్చిన వారిని ఎవరినీ నొప్పించకుండా వారికి అవసరమైన పనిని పూర్తిచేయడానికి తానే స్వయంగా స్పందించే తత్వాన్ని ఆదాల అలవాటు చేసుకున్నారు. గత పాతికేళ్ళుగా మచ్చలేని జన నాయకుడిగా నెల్లూరుజిల్లా రాజకీయాలలో ప్రకాశిస్తున్న రాజకీయ ధ్రువతార ఆదాల ప్రభాకరరెడ్డి. ఆయన ఏ పదవిలో ఉన్నా ఆ పదవికే వన్నె తెచ్చిన ఆణిముత్యం.

అందువల్లనే జనానికి ఆదాల అంటే అభిమానం. ఆదాల అంటే నమ్మకం. ఆదాల అంటే భరోసా. అందుకే నెల్లూరు నగరంలో మినీ బైపాస్ రోడ్డులో వున్న ఆదాల ఇంటికి జనం క్యూ కట్టారు. రూరల్ నియోజకవర్గంలో తమకు పెద్ద దిక్కు దొరికిందన్న ఆనందంతో సంబరాలు చేసుకున్నారు. నిజాయితీ, నిబద్ధత, నిష్కల్మషత్వం కల గలిసిన వ్యక్తి, తమకి నాయకుడైనందుకు రూరల్ ప్రజలు పొంగి పోయారు. విశేష రీతిలో ఆదాల ఇంటికి తరలిపోయారు. తమకి అండగా ఆదాల వచ్చాడని ఆనందపడిపోయారు. ఆదాల కూడా వారందరి నమ్మకాన్ని వమ్ము కానీయకుండా నెల్లూరులోనే ఉండి పోయారు. వారి అవసరాల్లో ఆదుకుంటూ రూరల్ ప్రజల గుండెల్లో నిండిపోయారు.







## 150 కోట్ల రూపాయలతో... 14 నెలల కాలంలో.. నెల్లూరు రూరల్ రూపురేఖలే మార్చేశారు

అప్పటికే ఎంపీగా జిల్లా అంతటా తన సేవాకార్యక్రమాలని విస్తరించి ప్రశంసలు అందుకుంటుండిన ఆదాల, తనని రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ప్రకటించిన అనంతరం నెల్లూరు నియోజకవర్గంలో అభివృద్ధిని ఉరకలెత్తించిన విధానం చూస్తే ఎంతటివారైనా ఆశ్చర్యపోవలసిందే. తాను ఇన్‌ఛార్జిగా వచ్చిన క్షణం నుండి తన దృష్టంతా రూరల్ అభివృద్ధిపైనే పెట్టారు. ఎంపీగా అటు కేంద్రం నుండి, నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుండి భారీ స్థాయిలో నిధులను మంజూరు చేయించుకున్నారు. కేవలం 14 నెలల కాలంలో నెల్లూరు నగరంలో రూరల్ పరిధిలోకి వచ్చే 26 డివిజన్లలో దాదాపు 150 కోట్ల రూపాయలతో 1209 అభివృద్ధి పనులకి శ్రీకారం చుట్టి, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

నగరంలోని అన్ని వార్డులలో పర్యటించారు. అక్కడ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తక్షణ అవసరాలని గుర్తించి నిధులు మంజూరు చేయించారు. అధికారులతో చర్చించి పనులు త్వరతగతిన జరిగేలా చర్యలు తీసుకున్నారు. తన స్వీయ పర్యవేక్షణలో రొట్టెల పండుగను ఘనంగా నిర్వహింపజేశారు. రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను అంబరాన్ని తాకే సంబరంగా నిర్వహించి అమ్మవారి భక్తులు, ముఖ్యంగా మహిళా లోకం నుండి ప్రశంసలు అందుకున్నారు. పెద్దాసుపత్రిని పలు సందర్భాల్లో సందర్శించి రోగుల అవసరాల పైన , ఆసుపత్రిలో వసతుల కల్పనపైన సమీక్షలు జరిపారు.



## ప్రగతి బాటలో పరుగులు పెట్టించారు!

నాడు - నేడులో భాగంగా అభివృద్ధి చెందుతున్న పాఠశాలలకి వెళ్లి అక్కడ పనుల నాణ్యతపై వాకబు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని అధికారుల సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. అవ్వాతాతలకి ప్రభుత్వం పెంచిన 3000 రూపాయల పింఛన్‌ని ఆదాలే స్వయంగా వెళ్ళి అందించారు. తన నియోజకవర్గంలో శాంతిభద్రతల సంరక్షణపై రాష్ట్ర డీజీపీని కలిసి చర్చించారు. రూరల్ నియోజకవర్గ పరిధిలోకి వచ్చే గ్రామీణ ప్రాంతాల్లో రైతాంగానికి అవసరమైన సదుపాయాలపైన మంత్రి కాకాణితో కలిసి అధికారులతో సమీక్ష జరిపారు. గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధి కోసం 20 కోట్ల రూపాయలకిపైగా నిధులు ఖర్చుపెట్టి పనులు చేపట్టారు. నగర శివార్లలో ఆటోనగర్ ప్రాంతాన్ని సందర్శించి వారి సమస్యలు తెలుసుకున్నారు. తక్షణమే స్పందించి వారికి అవసరమైన వసతుల కల్పనపై ఫోకస్ పెట్టారు. విస్తృత స్థాయిలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలను చేపట్టారు.

## మంచి చేయడం ఆదాల స్వభావం!

తనపై నమ్మకం పెట్టుకున్న వారికి మంచి చేయడమే తన స్వభావమని పలు సందర్భాలలో ఆదాల ప్రభాకరరెడ్డి చెప్పారు. తన వద్దకి పనిమీద వచ్చేవాళ్ళు నిరుత్సాహంతో తిరిగి వెళ్లకూడదన్నది ఆయన ఆలోచన. జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఆ అధికారిది ఏ స్థాయి అయినా ఆదాలే స్వయంగా వారితో మాట్లాడతారు. ప్రజల సమస్యలను వారికి నివేదించి పరిష్కార మార్గం చూపిస్తారు.

పాతికేళ్ళ సుదీర్ఘ రాజకీయ, సేవా అనుభవంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రూరల్ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా ఆదాల రేపటి ఎన్నికలలో పోటీ చేయబోతున్నారు. మంచితనం, మానవత్వం, మాట సాయం వంటి లక్షణాలతో ప్రజాక్షేత్రంలో పర్యటించబోతున్నారు. రూరల్ నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే నా విధి.. అంటూ ప్రజల పెన్నిధిగా.. వారి దీవెనల కోసం జనం సన్నిధికి వస్తున్నారు...!!

Edited, Published, Printed & Owned by **THUNGA SIVAPRABHATH REDDY**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at **Roopa Graphics**, Magunta Layout, NELLORE-3.
Cell: 9866314741. Editor-**THUNGA SIVAPRABHATH REDDY,** Managing Editor : **T.BHARATHI REDDY,** Sub-Editor : **MADDURU SRINIVASULU.** e-mail: lawyerpatrika@gmail.com